కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ వారి
సిద్ధమకరధ్వజ
శరీరములోని అశక్తతను అణగద్రొక్కి మెదడును, అవయవములకు ఉత్తేజాన్ని కలిగించును.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ; ప్రైవేట్ లిమిటెడ్.
18/1, 19, లోయర్ చిత్పూర్ రోడ్, కలకత్తా-1.

Regd No. M. 1118

సంపుటం 48 సంచిక 54

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

రిన్‌తాన్
తాంబూల మాత్రలు
పడిశము, కఫము, అజీర్ణము, వీనిని, హరించు; శ్రేష్ఠమైన సువాసన గలవి
యూనివర్సల్ కెమికల్ ఇండస్ట్రీస్ మదరాస్-7.

బుధవారం 24-5-1961 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

అస్సాం భాషావిధానాన్ని ప్రతిఘటించే పికెటర్లపై పోలీసు లాఠీచార్జి

ఏడుగురికి గాయాలు: పిలాంగ్‌లో నల్లజెండాలతో ఊరేగింపు

సిల్చార్ కాల్పులకు నిరసనగా కలకత్తా సహా, పశ్చిమ బెంగాల్ అంతటా హర్తాళ్

కలకత్తా, మే 23: వర్ధర్ ఖండిలో కలెక్టరు కచేరీని పికెటింగ్ చేస్తున్న వారిపై పోలీసు లాఠీచార్జి ఫలితముగా ఏడుగురు గాయపడ్డట్లు కరీంగంజ్ నుండి అందిన సమాచారం ద్వారా తెలుస్తోంది. వర్ధర్ ఖండి ఇక్కడికి 18 మైళ్ళ దూరంలో వుంది. గాయపడినవారిలో ఒకరిని వెంటనే ఆస్పత్రికి చేర్చారు.

ఈ పికెటింగ్ సందర్భమున ఆరుగురిని అరెస్టు చేసినట్లుకూడా ఆ వర్తమానంలో వున్నది.

షిల్లాంగ్‌లో మూడువేలమంది విద్యార్థులు నల్లజండాలతో జైలు పొడుగు వున్న ఊరేగింపు జరిపి సభ చేశారు. సిల్చార్‌లో మే 19న జరిగిన పోలీసు కాల్పులకు అనుమతిగా ఈ పికెటింగ్ జరిగింది.

రవాణా వాహనాలు మామూలుగా తిరుగుతున్నా, గౌహతిపట్టణం ఇవాళ నిర్మానుష్యముగా కనబడింది, పల్టాన్ బజార్ లో దుకాణాలను మూసివేశారు. హర్తాళ్ పూర్తిగా జరిగింది. పత్రికలను పంచిపెట్టే కుర్రాళ్లు పనిలోకి రాలేదు.

సిల్చార్ నుండి అందిన వర్తమానం ద్వారా కాచార్ సంగ్రామపరిషత్ మే 29 వరకు పికెటింగ్‌ను కొనసాగించవచ్చని తెలుస్తున్నది. ఆరోజున జిల్లా వ్యాప్తముగా హర్తాళ్ చేయదలచారు. పోలీసుల కాల్పుల్లో చనిపోయిన వారి అస్థికలను గాంధీభవన్‌కు ఊరేగింపుతో తీసుకొని వెడతారు.

రాత్రి 8 గంటలవరకు సిల్చార్ నుండి దుస్సంఘటన వార్త ఏమీరాలేదు.

పశ్చిమబెంగాల్ అంతటా హర్తాళ్

కలకత్తాలో అన్ని కార్యకలాపాలు బంద్

కలకత్తా, మే 24: గత శుక్రవారం నాడు సిల్చార్ లో జరిగిన కాల్పులకు నిరసనగా నేడు కలకత్తాలోనూ హుగ్లీ హౌరా, 24 పరగణాల జిల్లాలోనూ డ్రాహ్మాండమైన హర్తాళ్ జరిగింది. నగరంలోని ట్రాములు, బస్సులు తిదితిర రవాణా సౌకర్యాలన్నీ నేటి ప్రాతఃకాలంనించే నిలచిపోయాయి. అన్ని షాపులూ వ్యాపారసంస్థలూ మూసివేశారు. నగరంలోని అన్నిరకాల కార్యక్రమాలూ స్తంభించిపోయాయి.

రాష్ట్రవ్యాప్తంగా హర్తాళ్, సాధారణసమ్మె జరుపాలని వామ పక్షాలు, ట్రేడ్ యూనియన్ సంస్థలూ ఇచ్చిన పిలుపు నందుకొని ఈ సమ్మె జరిగింది.

నేటి ప్రాతఃకాలపు షిఫ్టునుండి కలకత్తా హౌరా తిదితర పారిశ్రామికప్రాంతాలలోని కార్మికులు పనికి వెళ్లటం మానివేశారు.

తెల్లవారుఝామునుండి నగరంలోని ముఖ్యప్రదేశాలలోనూ ప్రభుత్వ భవనాలముందు రోడ్డు క్రాసింగుల వద్ద పోలీసు కాపలా ఏర్పాటుచేయబడింది. పోలీసుల రేడియో కేకటాలు నగరవీధులలో తిరుగుతున్నాయి. పరిస్థితి ప్రతిచోటా ప్రశాంతంగా ఉన్నట్లు తెలుస్తున్నది.

అత్యవసరశాఖలైన అంబ్యులెన్సు, వైద్యశాలలు, అగ్నిమాపకశాఖలు, నీరు పాలు రవాణా, విద్యుచ్ఛక్తి ఇంజనీరింగు వాయువు, పత్రికలు ఈ సమ్మెలో పాల్గొనవనవసరంలేదని నిర్ణయించారు. సమ్మె సాయంత్రం 4 గంటలకు అంతం అవుతుంది.

సీద్దా హౌరాలలో ఈ సమ్మెవల్ల రైళ్ళు రాకపోకలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కొన్ని లోకల్ ఇంజను మాత్రం ప్రాతఃకాలంలో సీద్దా హౌరాలనుండి బయలుదేరాయి. అయితే ఈ బండ్లను దారిలోని రైలు స్టేషనుల వద్ద వాలంటీర్లు నిలిపివేశారు.

ఈ రెండుసేవలకూ రావలసిన ఇతర రైళ్లు అన్నీకూడ ఈ విధంగానే మ్యాన్ సేవనులలో నిలిపివేయబడినాయి.

నామపత్ర నాయకులు ఇచ్చిన సమ్మె పిలుపునందుకొని దుర్గాపూర్ లోని దుకాణాలు తిదితిర వ్యాపార సంస్థలూ నేటి ప్రాతఃకాలంనుండి మూసివేశారు.



"మీరు అంతరిక్ష విజేతలుగదా! ఆచంద్రుణ్ణి నాకు సాధించిపెట్టకూడదూ?" అయూబ్.

విల్లీ కౌన్సిళ్లఘట్టంలో సమష్టి మండలులు

ఆంధ్రలో జులై 1 నుంచీ ఏర్పాటు: ప్రభుత్వానికి సిబ్బందికి సాన్నిహిత్యాభివృద్ధికి కృషి

('ఆంధ్ర పత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, మే 23: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షులుగా రాష్ట్రస్థాయిలో ప్రభుత్వోద్యోగుల 'సమిష్టి సిబ్బంది మండలి'ని ఏర్పాటుచేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది. వచ్చే జులై 1 వ తేదీనుంచి ఈ మండలి పనిచేయడం ప్రారంభిస్తుంది.

యజమానిగా ప్రభుత్వానికి వాన్ గెజిటెడ్ సిబ్బందికి మధ్య అత్యంత సన్నిహిత సహకారసంబంధాలను పెంపొందింపజేయాలనే ముఖ్యోద్దేశంతో సిబ్బంది మండలి ఏర్పాటు చేయబడింది.

మండలియొక్క విధులు ఉద్దేశాలు ప్రభుత్వ ఉత్తరువులో ఈక్రిందివిధంగా వివరించారు.

ప్రభుత్వోద్యోగులో పౌరుత్వాన్ని పెంపొందించేందుకు సబార్డినేట్ ఉద్యోగులకు సంబంధించిన విషయాలలో ప్రభుత్వానికి ఉద్యోగులకు మధ్య ప్రగాఢ సంబంధ బాంధవ్యాలను కల్పించవలెను. ఉద్యోగుల సంక్షేమ సౌకర్యాలు కలిగించి, వారి సాంకేతిక బాధకాలు పరిష్కరించడానికి యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి.

సిబ్బందియొక్క అనుభవ, ఆశయాలను అత్యుత్తమ రీతిలో వినియోగించుకోవాలి. పరిపాలనలోను వ్యవస్థలోను శిక్షణకు, ముందు చిగురుకు ఉద్యోగులను పురిగొల్పవలెను. ఆఫీసు యంత్రాంగాన్ని, పనులలో పద్ధతులను అభివృద్ధి పరచి, ఈ విషయంలో సిబ్బందియొక్క సలహాలను సూచనలను పూర్తిగా గుర్తించడానికి అవకాశాలు కల్పించాలి. విశ్రాంతి, వినోదాలు, వైద్య సౌకర్యాలవిషయంలో తగు ఏర్పాట్లు చేయాలి.

ప్రభుత్వ ప్రతినిధులకు, సిబ్బంది ప్రతినిధులకు 'మధ్యే తరచు సంప్రదింపులు జరగడంవల్ల, వారి సమస్యలు త్వరితగతిని పరిష్కరింప బడుట మేగాక, ప్రభుత్వవర్గాలో అనుమానాలుగాని, అపార్థాలుగాని వున్నయెడల వాటిని వెంటనే తీర్చుకోవచ్చునని ప్రభుత్వం భావిస్తున్నది. వారి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుటానే కంటే యిది ఉత్తమమయినపద్ధతి.

మండలిలో ఈక్రిందివారు ఆఫీసర్ల తరఫున సభ్యులుగా వుంటారు: ప్రధాన కార్యదర్శి (చైర్మన్), ఆర్థిక కార్యదర్శి, రెవిన్యూబోర్డు సభ్యుడు, వైద్యశాఖ డైరెక్టర్, చీఫ్ ఇంజనీరు (పరిపాలనాశాఖ) వ్యవసాయ శాఖ డైరెక్టర్, విద్యాశాఖ డైరెక్టర్, ప్రభుత్వ ఉపకార్యదర్శి, జి. ఏ. డి (కార్యదర్శి).

సిబ్బంది తరఫున ఎనిమిది మందికి తక్కువగాకుండాను, 12 మందికి ఎక్కువగాకుండాను ఈ క్రింది అయిదు సంఘాలు సభ్యులను నియమిస్తారు:— ఆంధ్రప్రదేశ్ సచివాలయ సంఘం, హైదరాబాదు వాన్-గెజిటెడ్ ఆఫీసర్ల సెంట్రల్ యూనియన్, ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓల సంఘం, ఆంధ్రప్రదేశ్ వాలంగన తిరగతి ఉద్యోగుల యూనియన్, ప్రభుత్వోపాధ్యాయుల యూనియన్. మండలి మొదటి సమావేశం జులై 1 వ ప్రారంభి మవుతుంది. ఈ సభ్యులు 1962 వార్షిక సమావేశాంతం వరకు ఉంటారు.

సిబ్బంది మండలి మొదట రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిశ్చయించినప్పటికీ, ఆ తరువాత శాఖలు, జిల్లా, ఆఫీసుల వారీగా మండలులను ఏర్పాటు చేస్తారు.

సిబ్బంది సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడానికి సచివాలయంలోను, తిదితర కార్యాలయాల్లోను ఒక సీనియర్ ఆఫీసరు సంక్షేమ ఉద్యోగిగా నియమించాలని ప్రభుత్వం నిశ్చయించింది. సమష్టి సిబ్బంది ఏర్పాటువల్ల క్రమశిక్షణ, సౌహార్దం, సిబ్బందిలో, సంతృప్తి పెరుగగలదని ప్రభుత్వం ఆశిస్తోంది.

ప్రభుత్వ నిర్ణయానికి ఉద్యోగుల సంఘాలు హర్షం ప్రకటించాయి. మండలిలో వాలంగన తిరగతి ఉద్యోగుల (జవానులు) యూనియన్‌కు కూడా ప్రాతినిధ్యం యివ్వకపోవడం వల్ల వారు ఆనందాన్ని వెలిబుచ్చారు.

విజయవాడ - సికిందరాబాద్ సెక్షన్‌లో రైలుమార్గం అభివృద్ధి

ఎక్కువబండ్లు నడపడానికి వీలుగా ఏర్పాట్లు: పని ప్రారంభమైనట్లు రైల్వేఅధికారి వెల్లడి

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 23: సికిందరాబాద్ - విజయవాడ; కాజీపేట-బల్లార్షా రైల్వే సెక్షనులలో నానాటికి పెరుగుతున్న రవాణా దృష్ట్యా రైల్వేలైను వాహకశక్తి పెంచటానికి అదనపు బ్లాక్ స్టేషనుల నిర్మాణమూ, స్టేషనులలో అదనపు లైనులు వేయటమూ మున్నగు అనేక ఇంజనీరింగు పనులు ప్రారంభించారు.

సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంటు ఒకప్రకటనచేస్తూ యీ రైల్వేలైనులకు అదనపు వాహకశక్తిని పెంచవలసిన అగత్యాన్ని వివరించారు. ఈ లైనుపై రవాణాలు రోజుగా జరుగుతున్నందున వాహకశక్తిని పెంచకతప్పనిసరి లేదని ఆయన అన్నారు. పైనచెప్పిన పనులవల్ల కలిగే అదనపు వాహకశక్తివల్ల లైనుపై ఎక్కువ సామానుబండ్లు రవాణాకు సరుపాయం చేకూరగలదని ఆయన అన్నారు.

ఈ దృష్టిలోనే సికిందరాబాదు-నాడి సెక్షనులో హుస్సేన్ సాగర్-హైదరాబాదులమధ్య వున్న ఖైరతాబాదు స్టేషనును క్రాసింగ్ స్టేషనుగా ఇటీవల మార్చారనీ ఇందుకు 4,85,000 రూపాయలు ఖర్చుఅయిందని ఆయన వివరించారు.

ఈ సేషనులో ఆదనపు బండ్ల క్రాసింగ్‌కు వీలుగా క్రొత్తగా స్టేషను భవనం నిర్మించారు. ఈ స్టేషనును క్రాసింగ్ స్టేషనుగా మార్చటంవల్ల ఒకప్రక్క హుసేన్ సాగర్ జంక్షన్‌లోనూ వేరొకప్రక్క హైదరాబాదులోనూ ప్రయాణికులుబండ్లు నిలిచిపోయే పరిస్థితి తప్పిపోయింది. సికిందరాబాదు, హైదరాబాదులమధ్య రైల్వేలైను వాహకశక్తికూడ పెరిగిందని డివిజనల్ సూపరింటెండెంటు యీ ప్రకటనలో వివరించారు.

సీలేరు ప్రాజెక్టు:

గుట్వాడ ఆనకట్టకు ఒరిస్సా అడ్డుపుల్ల

డా॥ సంగతి తేలేదాకా ఆపాలని కోరేనూచన

చర్చలకు రానున్నట్లు ఆంధ్ర వర్తమానం

భువనేశ్వర్, మే 24: సీలేరుమీదుగా మల్కింపు కట్టను నిర్మించే విషయంలో ఏర్పడిన ప్రతిష్టంభనను పరిష్కరించటానికి మళ్లీ కొత్తగా చర్చలు జరపాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక ప్రతిపాదన చేసింది. ఈ అంశంపై సంప్రదింపులకుగాను ఒక అధికార బందాన్ని భువనేశ్వర్‌కు పంపుతున్నట్లు ఆంధ్రప్రభుత్వం, ఒరిస్సాప్రభుత్వానికి తెలియజరచింది.

చర్చలు ఏ తేదీన జరిగేదిమాత్రం యింకా నూచించలేదు. ఒరిస్సాకు ఎప్పుడు అనుకూలంగా ఉండేదీ తెలుసుకునే ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యీ లేఖనుపంపి ఉండవచ్చునని యిక్కడ భావిస్తున్నారు.

ఒరిస్సాపై పునగల యీ మల్కింపు కట్టమీదఆంధ్ర అధికారులుపనిసాగిస్తూ ఉండగా ఒరిస్సా అధికారులు యీ పనులను నిలిపివేసిన సంగతి విదితమే. మే 8 న ఆంధ్ర, ఒరిస్సా ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలవల్ల ఫలితం లేకపోయింది. మూడవప్రణాళికాకాలంలో ఉభయప్రభుత్వాలు సమిష్టిగా తలపెట్టిన ప్రాజెక్టును ఎక్కడ నిర్మించేదీ ఎటూ త్వరలో నిర్ణయం కానున్నందువల్ల రెండవ ప్రణాళికాకాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంకల్పించిన యీ మల్కింపుకట్ట నిర్మాణాన్ని విరమించవలసినదిగా ఒరిస్సా కోరవచ్చునని తెలుస్తున్నది.

ఈ ప్రధాన పథకం (ప్రాజెక్టు) విషయంలో రాష్ట్రపరిహద్దుల్లోని బలిమెల వద్ద డాము నిర్మించాలనే ప్రాతిపదికపై ఒరిస్సాప్రభుత్వం మళ్ళీ కొత్తగా తియారుచేసిన లెను నివేదికను భారతి ప్రభుత్వానికి యిదివరకే పంపించింది. ఇదే విధంగా ఆంధ్రవారుకూడా తమ నివేదికను పంపవలసినదిగా కేంద్రం కోరి ఉన్నట్లు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నివేదిక యింకా చేరనట్లు తెలుస్తున్నది.

ఈ డామును గుంటేవాడవద్ద నిర్మించాలని ఆంధ్ర సూచించింది.

కసైఅధినేత కలాంజిఅరెస్టు?

కోకిల్ హత్ విల్లీలో దిగిన విమానం జప్తు

ఆయెపోర్ట్ విల్లీ, మే 23: దక్షిణ కసై రాష్ట్రాధినేత శ్రీ అల్బర్ట్ కలాంజి విమానము కోకిల్ హత్ విల్లీలో దిగగానే కాంగో కేంద్రప్రభుత్వ సైనికులు స్వాధీనం చేసుకున్నట్లు నేడక్కడి తెలిసింది.

కాంగో వాయుకుల రాండ్ టేబుల్ సమావేశానికి హాజరవుతున్న శ్రీ కలాంజిని తీసుకపోయేందుకు విమానము వచ్చిందని కేంద్రప్రభుత్వ సైనికులు భావించి విమానంలోని బెల్జియన్ పైలట్‌ను ప్రయాణికులను అరెస్టు చేశారు.

4 వారాలక్రితం అరెస్టయిన శ్రీ షాంబే విమానం ప్రక్కన శ్రీ కలాంజి విమానాన్ని వుంచినట్లు తరువాత తెలియవచ్చింది. కోకిల్ హత్ విల్లీ పట్టణంలో శ్రీ కలాంజి స్వేచ్ఛగా తిరుగుతున్నట్లు వార్తలందాయి.

దక్షిణ కసైలో శ్రీ కలాంజి ప్రతిపక్షులు అధికారాన్ని హస్తగతం చేసుకునేందుకు ప్రయత్నించగా కలాంజి సైన్యాలు ప్రతిఘటించాయని, తిరుగుబాటు వార్తతో సంకులసమరం జరుగుతున్నదని వార్తలందాయి.



అమెరికా, చీనా, భారతదేశం, పొగాకును వండించుట, వాడుట మరియు ఎగుమతి చేయుటలో ప్రముఖ దేశాలు. ఈ నాడు ప్రపంచమండు పొగాకు వండించే పెద్ద దేశాలలో అమెరికా, చీనాదేశాల తరువాత భారతదేశం ముందువరిగా పరిగణింప బడుచున్నది. పదునదేయందిన వర్తివిచూ పొగాకు ఎగుమతులవల్ల 1959 లో భారతదేశం ఎదేశ మారకపు సొమ్ము మూడంగా 16 కోట్ల రూపాయలకంటె కొంచె మెక్కువధనమును గడించినది.

పొగాకు గాధ...7

పనామా
మంచి సిగరెట్—
చివరిదమ్మువరకూ మంచిది
బొంబాయి-57
భారతదేశమందు ఇట్టి నరిత్రమల్లో గొప్ప జాతీయ సంస్థ
GT. 707 TEL
Gaurav Advertising

భాయీ సాబ్



"ఈ సారి బహుమతి పత్రాలలో మనం గెలవడం భాయీ! అందుకే పాతకారు కోసం ప్రయత్నిస్తున్నా! తెలిసిందా భాయీ!!

నెహ్రూ-సంజీవరెడ్డి చర్చలు

న్యూఢిల్లీ, మే 28: అస్సాం, ఈశాన్య పరిహద్దు ప్రాంతాలలో మూడు రోజులు పర్యటించి నిన్న రాజధానికి చేరుకున్న ప్రధాని నెహ్రూను కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి నేడు కలుసుకున్నారు.

పాక్ సరిహద్దులపై రష్యన్ ఆయుధాలతో ఆఫ్గన్ దాడులు

ఆయూబ్ ఆరోపణ: సోవియట్ ప్రభుత్వానికి విన్నవించనున్నట్లు వెలడి

ఢాకా, మే 23: ఆఫ్ఘన్ సరిహద్దులలోని గిరిజనులు పాకిస్తాన్‌పై యిటీవల జరిపిన దాడుల్లో వారికి రష్యా, ధనాన్ని యింకా యితర విధాల సహాయాన్ని యిచ్చి ఉన్నదని పాకిస్తాన్ అధ్యక్షుడు ఫీల్డ్ మార్షల్ ఆయూబ్ ఖాన్ విమర్శించారు.

'అసంతుష్టులైన యీ గిరిజనులు' రష్యన్ ఆయుధాలను ఉపయోగిస్తున్నట్లు గూడా పాకిస్తాన్ అధ్యక్షుడు పేర్కొన్నారు.

"పాకిస్తాన్ ఆఫ్ఘనిస్తాన్ వివాదాల్లో ప్రవేశించిన" రష్యన్ ప్రభుత్వానికి యీ విషయమై విజ్ఞాపన చేసుకోవటాన్ని గురించి తన ప్రభుత్వం పరిశీలిస్తుందని ఫీల్డ్‌మార్షల్ ఆయూబ్ ఖాన్ చెప్పారు.

"రష్యా యిలాంటి విధానాన్ని అనుసరించటం తప్పవని. మేము మిత్రులుగా ఉండాలని అభిలషిస్తున్నాము. అయితే అవతలివైపునుంచి ప్రోత్సాహమే లేదు." అని అధ్యక్షుడు ఆయూబ్ తెలియజేశారు.

పరిస్థితిని జాగ్రత్తగా గమనించవలసి ఉన్నదంటూ, యీ విషయంలో తరువాతి దశలో వ్యవహరించటానికి తాము సిద్ధంగా ఉండవలసి ఉంటుందనీ, అవిధంగానే తాము వ్యవహరిస్తున్నామనీ అయన చెప్పారు. తాము పాకిస్తాన్‌లో ఉండగోరుకున్నదీ లేదీ నిర్ణయించుకునే హక్కును ప్రజలకు యివ్వాలని జర్గన్ ప్రభుత్వం కోరుకునే ఉన్నదనీ, అది మరోదేశం ప్రస్తావించిన గొప్పవగాని ఆ ప్రాంతీయుల అభిప్రాయం ఎంతకాలం కాదనీ యిక్కడ ఒక విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ పాకిస్తాన్ అధ్యక్షుడు పేర్కొన్నారు.

కృష్ణా, గోదావరి జలాల సమస్య

బొంబాయి, మే 23: కృష్ణా గోదావరి జలాల పంపిణీ సమస్య విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాలు తెలుసుకొనేందుకు సుప్రీతీ సంఘం రేపు ఇక్కడికి రానున్నారు. వాళ్లుగోజులు ఇక్కడ వుండి 28 వ తేదీన బయలుదేరి మైసూరు వెడతారు.

శ్రీమతి ఇందిర

మాస్కో, మే 23: శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడకు వచ్చారు. రష్యా సాంస్కృతిక మంత్రి, శ్రీ ఎకటెరినా ఫర్ట్‌సేవాతో వారు మాపేశి మర్యాదని టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

అస్సాం భాషావిధానం మారే అవకాశం

న్యూఢిల్లీ, మే 23: కచార్ జిల్లా ప్రజలు, పర్వతప్రాంతీయుల న్యాయమైన కోరికలకు అనుగుణంగా అస్సాం ప్రభుత్వ భాషావిధానాన్ని సవరించుకోవలసిన అవసరాన్ని పరిశీలించి అస్సాం ప్రభుత్వానికి జాతీయస్థాయిలో కాంగ్రెస్ అగ్రనాయకులు సలహా ఇవ్వవచ్చునని తెలుస్తున్నది.

కచార్ జిల్లాలో ఆందోళనకూ, పర్వతప్రాంతాలు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుచేయాలనే కోరికకూ అస్సాంప్రభుత్వ భాషావిధానము, అస్సామీ భాషను తలుపై విధిస్తున్నారనే అల్పసంఖ్యాకులఅభిప్రాయమూ కారణాలు. అయితే కాంగ్రెస్ వాదులు, ప్రతిపక్షాలవారూ అనుసరించిన ధోరణివల్ల అస్సాం ప్రభుత్వం పంతస్థకొన్ని ఆమోదించి అమలుపరచనేరదు.

అల్పసంఖ్యాక భాషావర్గాలను పంతృప్తిపరచే విధంగా భాషావిధానాన్ని మార్చవేయాలనే విషయాన్ని వాయత్కరం ఇవ్వమని గుర్తించినట్లు కనపడుతున్నది. ఇటీవల అస్సాం వచ్చినప్పుడు ప్రధానమంత్రి పర్వతప్రాంతాలవారితో మాట్లాడుతూ నిశుమించాలని అనుకుంటున్నట్లు సంఘం భావి విధానాన్నికూడ పరిశీలించవచ్చునని అన్నారు. ఇంకుకు పర్వతప్రాంతీయులు అంగీకరించి ముఖ్యమంత్రి చాలీహాకూడ నిష్కపటంగా వ్యవహరించాలని కోరారు.

అస్సాంను ద్విభాషాప్రాంతంగా ప్రకటించాలనే కచార్ జిల్లావాసులు తిదితీరాలు కొందరు చేస్తున్న అభ్యర్థనను అస్సాం కాంగ్రెస్ నాయకత్వం ఆమోదించటం సాధ్యపడదు కాబట్టి అల్ప సంఖ్యాకుల న్యాయమైన కోరికలు మన్నిస్తూ భాషావిధానాన్ని సవరించమని అస్సాంకాంగ్రెస్ నాయకులకు సలహా ఇవ్వవచ్చు.

అఖిల భారత కాంగ్రెస్ సభల సందర్భంగా గుర్తుపూర్ వస్తున్న అస్సాంనాయకులకు అక్కడే ఈ సలహా అందచేయబడవచ్చునని తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌వర్క్స్‌శాఖ
నెల్లూరు.

పని పేరు: కనుపూరు కాలువత్రవ్వుట-మైలు 1/0 నుండి 2/0 మరియు 3/0 నుండి 10/0 వరకు నెల్లూరుజిల్లా.

మూపరిం టెండింగు ఇంజనీరుగారి ఆఫీసులో తే 15-6-61 న పైపనికి కొటేషనుఫారములో సీల్డు టెండర్లు తీసికొనబడును.

టెండరు డాక్యుమెంట్ల ఖరీదు రు 10-20 న.పై.

టెండరు డాక్యుమెంట్లు కోరుటకు ఆఖరు తేదీ 3-6-1961

టెండరు ధరావతు రుసుము రు37.500

మీర్ ఖుషిరుద్దీన్ అహమద్‌ఖాన్, సూపరింటెండింగు ఇంజనీరు, నెల్లూరు సర్కిల్, నెల్లూరు.

కావలెను

తూర్పు గోదావరి జిల్లా, తుని యందలి శ్రీ రాజాస్ హైస్కూలులో 1961-62 సంవ పని చేయుటకు (1) అర్హతలు గల తెలుగు పండితులు గ్రేడు I, (2) అర్హతలు గల తెలుగు పండితులు గ్రేడు II, (3) కొయ్య పనులకు అర్హతగల క్రాఫ్ట్స్ ఇన్‌స్ట్రక్టరు (4) హైయర్ గ్రేడ్ టి.టి.సి.గల డ్రాయింగు మాస్టర్, (5) లెక్కలు సైన్సు, హోమ్ సైన్సు లాంగ్వేజస్ బోధించుటకు బి.యిడి. లు (6) సెకండరీ గ్రేడ్ ట్రైనింగు పొందిన ఉపాధ్యాయులు.

పరిం పబడిన స్కేలున్ను మీద జీతం, డి. ఎ. ఇవ్వబడును. కరస్పాండెంటుకు దరఖాస్తు చేయవలెను. దరఖాస్తు కాపి డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ ఆఫీసర్, కాకినాడ, తూ.గో.జిల్లా, వారికి పంపవలెను.

కనబడుటలేదు

కుబ్బరత్నమ్మ. మతి చెడిపోయినది. 10-5-61 తేదీన కర్నూలు ఆస్పత్రి నుండి తప్పిపోయినది. వయసు 20 సం॥లు. రామనవాయ.సుమారు 5¼ అడి పొడుగు. ఆచూకీ తెలుపువారికి బహుమతి ఇవ్వబడును. ఎన్. శేషాద్రి శెట్టి, కొత్తపేట, పుల్లంపేట R. S. కడప జిల్లా.

Govt. Recognised Institute

రేడియో ఆఫీసర్, వయర్ లెస్ ఆపరేటర్, టెలిగ్రాఫిస్టు, టెలిఫోన్ ఆపరేటర్స్ కోర్సులందు విజయవంతగా శిక్షణ యివ్వగల యే కైక యిన్‌సిట్యూట్. రాయల్ టెలిగ్రాఫ్ యిన్‌స్టిట్యూట్, మద్రాసు-2, వెంటనే చేరండి-ప్రాస్పెక్టసు 50 n. P.

అమ్మకమునకు

గవర్నమెంటు అడవులకు చెందిన పత్రలోగోరుడు (Raawolfia sorpentina), మరియు కొరంగాపూరీ, కొట్‌పాడి చెంబేలులోని ఉపయోగము లేని భూములు, 19-6-1961 తేదీ ఉ॥ 11 గంటలకు జయపూరు యందలి డివిజనల్ ఫారెస్టు ఆఫీసు, జయపూర్ కొరపుట్ జిల్లా, ఒరిస్సా, వద్ద బహిరంగ వేలములో అమ్మబడును.

లీసు కాలము: 28-2-1962 వరకు.

ఇతర వివరములకు దిగువ సంతకము చేసినవారికి దరఖాస్తు చేయవలెను.

డి. డి. దాస్,
డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసర్,
జయపూర్ డివిజన్, జయపూరు. 16-5-61

ఇటీవల ప్రాగ్దుటూరులో జరిగిన "రాయల నాటక కళాపరిషత్తు" పోటీలలో "శ్రీ భరత మాతా నాట్యమండలి" వారు ప్రదర్శించిన "శ్రీకృష్ణ తులాభారం" నాటకంలో నటించి ఉత్తమనటుడుగా బహుమతిపొందిన "శ్రీ కె.నాగభూషణంగారు"

కావలెను

తెలుగు బి.ఇడి, సంస్కృత పండిట్ గ్రేడ్ I, తెలుగు పండిట్ గ్రేడ్ II, సెకండరీ గ్రేడ్ అసిస్టెంట్లు, పార్టుటైం హిందీ ఉపాధ్యాయులు, ఒక గుమాస్తా కావలెను. గవర్నమెంటు స్కేలులోని జీతం. కరస్పాండెంటు, ఎస్.ఎల్.ఎస్.వి.వి.ఎస్. హైస్కూలు, పెదకు తేవి (పి.బి.) కృష్ణాజిల్లా, వారికిదరఖాస్తుచేయవలెను. దరఖాస్తు కాపీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఓరియంటల్ స్కూల్స్, (ఆంధ్రప్రదేశ్) విజయవాడ-2 వారికిపంపవలెను

నరసరావుపేట మునిసిపాలిటీ

టెండరు నోటీసు

బాలికల మునిసిపల్ మిడిల్ స్కూళ్లకు దిగువ కనబరచిన సేకు ప్రూను ఫర్నిచర్ సప్లయి చేయుటకు 2-6-61 తేది సా॥ 4 గంటలవరకు సీలువేసిన టెండర్లుకోరబడుచున్నది. టెండరు పరతులు, స్పెసిఫికేషన్లు వగైరా దరఖాస్తు చేసి పొందవచ్చును. టెండరుతోపాటు రు. 100 ఎర్నెస్టుమని క్రింది డిపాజిట్టు చేయవలెను.

1. కుర్చీలు –15
2. రెండుడ్రాయర్లు గల టేబిల్స్–10
3. బెంచీలు –50
4. స్టూల్సు – 2

సం. కె. సత్యనారాయణ,
కమీషనరు. 17–5–61
మునిసిపల్ ఆఫీసు, నరసరావుపేట

EDUCATIONAL

గవర్నమెంటు ద్రవ్య సహాయముతో అంధ్రప్రదేశ్-డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారి కంట్రోలు క్రింద రికగ్నయిజు కాబడి నడుపబడుచున్న జానులపాడులోనిఇండస్ట్రియల్ ట్రయినింగు స్కూలులో 2 సం॥ కాలపరిమితిగల పర్టిఫికెటు కోర్సులలో ట్రయినింగు చదువుటకు ప్రవేశింపదలచినవారు తమదరఖాస్తులువెంటనే పంపుకోవలెను. 1. వీవింగు, స్పిన్నింగు(కం)అగ్రికల్చర్ కోర్సు, 2. కటింగ్ & టైలరింగ్ కోర్సు. 8 వ తరగతినుండి S.S.L.C. వరకు విద్యాయోగ్యతలు. పూర్వము పలెనే షెడ్యూల్డు వెనుకజడిన తరగతుల వారికి గవర్నమెంటు స్కాలరీ షిప్పులు గలవు పురుషులకు స్త్రీలకు ప్రత్యేకముగా గవర్నమెంటువారు కాంక్షన్ చేసిన హాస్టళ్లు గలవు. M.Q. ద్వారా రు 1/- పంపి నిర్ణీత ఫారములు ప్రాస్పెక్టస్ వివరములు పొందవచ్చును. కరస్పాండెంటు, ఇండస్ట్రియల్ ట్రైనింగు స్కూలు, జానులపాడు PO పెదవంటిపాడు(via) దాపట్ల (తాలూకా), (గుంటూరుజిల్లా)

తెనాలి మునిసిపాలిటీ

టెండరు నోటీసు

తెనాలి మునిసిపల్ మెయిన్ ఆయుర్వేద వైద్యశాలకు 1961-62 సంవత్సరమునకు వలయు మూలికలు వగయిరాలు సప్లయి చేయుటకుగాను సీలు చేయబడిన టెండర్లు 15-6-61 తేదీ సాయంత్రం 4-30 గం॥ వరకు తెనాలి మునిసిపల్ ఆఫీసులో మునిసిపల్ కమీషనరుగారిచే తీసుకొనబడును. టెండరు డిపాజిట్టు రు 50/- రొఖం, ముందుగా మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి తగు రసీదు టెండరుతో జాబులుచేయవలెను. ఇతర వివరములు మునిసిపల్ ఆఫీసులో ఆఫీసు పనిచేయు వేళలందు తెలిసికొనవచ్చును. టెండరు షెడ్యూలు కాపీ మునిసిపల్ ట్రెజరీలో రు 1 చెల్లించి 13-6-61 తేదీలోగా పొందవలెను.

(సం) కె. యల్. కాంతారావు,
కమీషనరు.

టెండరు నోటీసు

యీ దిగువ కనపరచిన పనులుచేయుటకు సీలువేసిన టెండర్లు యీ క్రింద అడ్రసువారికి 31-5-61 వ తేదీన మధ్యాహ్నము 3 గంటల వరకు తీసుకొనబడును. టైముమీరి వచ్చిన టెండర్లు నిరాకరించబడును. ఆ దేదివరకు సాయంకాలము 4 గంటలకు వచ్చిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుచేగాని లేక వారి అధికారము పొందినవారిచేగాని టెండర్లు తెరువబడును. పదరు పనులకు రొద్దురుగా చూపబడిన వెంత్తము డిపాజిట్టు చెల్లించవలెను. యితర షోకట్లా యీ ఆఫీసుకు వ్రాసి తెలుసుకొనవచ్చును.

పని వివరములు	డిపాజిట్టు
1. కమ్మగేరి ఫాయిఖానా డొడ్డి కట్టుటకు	రు. 65
2. ఆఫీసుపుకు రెంటుపేయుట (28 పాయింట్లుదాటాపు)	100

(సం) జి. కొత్తూరయ్య, బి. ఏ.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు. బిలేజి పంచాయితీ, యూడికి, అనంతపురము జిల్లా

తెలుగు రాష్ట్రం

ఉడ్‌కాక్‌చే కృష్ణన్ ఓటమి: డబుల్స్‌లోనూ పరాజయం

పశ్చిమ బెర్లిన్ పోటీల ఫలితాలు: ఫ్రేజర్‌ను మెర్లో ఓడించిన రీతి

బెర్లిన్ (పశ్చిమవిభాగం), మే 21: ఈ సంవత్సరం వింబుల్డన్ ఛాంపియన్‌షిప్ సంపాదించే అవకాశంకల ఇద్దరు ముగ్గురిలో ఒకరుగా పరిగణించబడుతున్న శ్రీ ఆర్. కృష్ణన్‌ను నేడిక్కడ అంతర్జాతీయ లాన్ టెన్నిస్ టోర్నమెంటు సెమిఫైనలులో ఆస్ట్రేలియా ఆటగాడు డబ్ల్యు. ఉడ్‌కాక్ 6-4, 6-3, 6-2 గేములతో ఓడించివేశారు.

ఇంతకుముందు మొదటి సెమిఫైనలులో, రెండు చేతులుకలిపి బ్యాటు పట్టుకొని ఆడే ఇటాలియన్‌పాట్టి గట్టి ఆటగాడు శ్రీ ఎల్. మెర్లో వింబుల్డన్ ఛాంపియన్ శ్రీ నీల్ ఫ్రేజర్‌ను (ఆస్ట్రేలియా) 4–6, 4–6, 6–3, 6–0 గేములతో ఓడించి టెన్నిస్ వర్గాలలో సంచలనాశ్చర్యాలు కలిగించారు.

డబుల్స్ పైనలులో ఆస్ట్రేలియనులు శ్రీ ఫ్రేజర్, శ్రీ వుడ్‌కాక్ భారతీయులు శ్రీ కృష్ణన్, శ్రీ పరేశ్ కుమార్ లపై 7–5, 6–1, 3–6, 4–6, 6–3 గేములతో విజయ మొందారు. అతి ముఖ్యమైన చివరి సెట్టులో భారతీయులు 3–2 గేములతో ఒకప్పుడు అధిక్యత వహించినప్పటికి, కొని తర్వాతి గేమును ఆస్ట్రేలియనులు గెలుచుకొని 3–3 తో సమానమైనారు. ఆ పిమ్మట వరుసగా మూడు గేములు, సెట్టు, మ్యాచి గెలుచుకొన్నారు.

పత్రికల వార్తలపై సింహళంలో నిషేధం

మూడు సంవత్సరాలలో మూడుసార్లు అమలు

కొలంబో, మే 21: సింహళంలో గత 84 రోజులుగా పత్రికల వార్తా ప్రచురణపై నిర్బంధం కొనసాగుతూ ఉంది. ఈ నిర్బంధం ఇంకెంతకాలం కొనసాగుతుందో తెలియటంలేదు. ఏప్రిల్ 17 వ తేదీన అత్యావసర పరిస్థితి ప్రకటించటంతో ఈ నిర్బంధం అమలులోకి వచ్చింది

గత మూడు సంవత్సరాలలో పత్రికల వార్తలపై మూడు పర్యాయాలు నిర్బంధం విధించటం జరిగింది. 1958 వ సంవత్సరంలో భాషా వివాదోద్రిక్తతల్లో ఒక సారి, కీ॥ శే॥ భండారనాయకే (సింహళ మాజీ ప్రధాని) హత్య జరిగిన సంబర్భంలో 1959 లో ఒకసారి గత ఏప్రిల్ 17 వ ఒకసారి ఈ నిర్బంధం అమలుపరుచబడింది.

ఈ పర్యాయం గతంలోవలె పత్రికలు ఈ నిర్బంధానికి గురవన తెలియచేయలేదు కాని ప్రతిరోజూ మొదటి పేజీలో నిర్బంధం అమలులో ఉన్నట్లు ప్రజలకు జ్ఞప్తి చేస్తూ ప్రకటనలు చేస్తున్నాయి.

సిలోన్ టైమ్స్ పత్రిక 'తోజువారీ వార్తాఖానీ' శీర్షికను ఎత్తివేసింది. నిర్బంధంతొలగితే కాని ఈ శీర్షిక నిర్వహించ సాధ్యపడదని పేర్కొన్నది. ఈ పత్రికే సింహళ పరిస్థితిపై ఒక లండన్ పత్రిక వ్యాఖ్యను తొలగించబడిన భాగాలను ఖాళీగా వదలి ప్రచురించింది.

సింహళంలోని తమిళ సింహళభాషా వివాదాలకు సంబంధించిన వార్తలపైన మాత్రమే ప్రభుత్వ నిర్బంధాలు అమలు పరుస్తున్నది. ఈ నిర్బంధాలలో చాల భాగాన్ని పత్రికలు తమకుతామై అమలు జరుపుకుంటూ అనుమానం వచ్చినపుడు సమాచారశాఖ ఆక్టింగ్ డైరెక్టర్ శ్రీ లియొనెల్ ఫెర్నాండోను సంప్రతిస్తున్నారు.

సెన్సారు ఆమోద ముద్రలేని విదేశీ వితరణల కేబిల్స్‌ను, టెలిగ్రాములను తంతి తపాలాశాఖవారు ఆమోదించటం లేదు.

పార్లమెంటు కార్యక్రమాన్ని గూర్చిన వార్తలపై నిర్బంధాలు లేవు.

కాంగోలో సమితి అధికారి

స్టూరే లిన్నర్ నియామకం

లియోపోల్డ్‌విల్లే, మే 21: కాంగోలో సమితి కార్యక్రమాల అధికారిగా బిక్స్ రాజ్యసమితిపౌరకార్యక్రమాల అధికారి డాక్టర్ స్టూరే లిన్నర్‌ను (స్వీడన్) తాత్కాలికంగా నియమించారు. శ్రీ రాజేశ్వరదయాళ్ కాంగోకు తిరిగి వచ్చి తమ బాధ్యతను స్వీకరించగలరనే ప్రకటన వెలువడవలసి ఉన్నది.

శ్రీ లిన్నర్ నియామకాన్ని గురించి ప్రకటించిన సమితి ప్రతినిధి శ్రీ దయాళ్ పునరాగమనాన్ని గురించి తమకు ఏసమాచారమూ అందలేదని అన్నారు.

శ్రీ దయాళ్ పునరాగమనాన్ని గురించి ఒక వారంరోజులయినా ఇక్కడ వదంతులు వ్యాపించాయి. సమితి ప్రధాన కార్యదర్శి ప్రత్యేక ప్రతినిధిగా పనిచేసిన శ్రీ దయాళ్ మార్చి 10 వ తేదీన న్యూయార్కు వెళ్ళారు.

అప్పటినుండి రెండువేలల కాలం తాత్కాలికంగా సమితి కాంగో కార్యక్రమానికి అధిపత్యం వహించిన శ్రీ మెక్కి అబ్బాస్ నిన్న ఆడిస్ అబాబాకు బయలుదేరి వెళ్ళారు. ఆయన పోకడనుగురించి ముందు ప్రకటన జరుగలేదు.

మైసూర్‌కు తిరిగి హాకీ ఛాంపియన్‌షిప్

స్త్రీల పోటీలలో మద్రాసుపై గెలుపు

భోపాల్, మే 22: మైసూర్ మహిళలు జాతీయ హాకీ ఛాంపియన్‌షిప్‌ను నిలుపుకొన్నారు. నేడిక్కడ జరిగిన ఫైనలు పోటీలో వారు మద్రాసుపై 2-1 గోలులతో విజయమొందారు.

మైసూర్ సెంటర్ ఫార్వర్డ్ నిర్మల రెండు గోలులూ సాధించారు. మద్రాసు రైట్ ఇన్ ఎస్టెల్లే బ్రెబిట్ ఒక్కగోలు కొట్టారు.

పదికేలమంది ఈ పోటీని తిలకించారు.

గుంతకల్లులో టెన్నిస్ పోటీలు

రాష్ట్రసంఘ కార్యదర్శి ప్రకటన

విజయవాడ, మే 22: ఆంధ్రప్రదేశ్ లాన్ టెన్నిస్ సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ ఆలీ అక్బర్ (విజయవాడ-2) క్రిందివిధంగా తెలియజేస్తున్నారు:

"గుంతకల్లు రైల్వే ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యాన గుంతకల్లులో జూన్ నాల్గవ తేదీనుంచి ఓపెన్ టెన్నిస్ టోర్నమెంటు నిర్వహించబడుతుంది.

పురుషులకు ఒక్కొక్కరికి, ఇద్దరిద్దరికి పోటీలు జరుగగలవు. పాల్గొనగోరేవారు 25 వ తేదీలోగా దరఖాస్తులు పంపాలి."

మద్రాస్ చతురంగ పోటీలు

మరికొన్ని ఫలితాలు

మద్రాస్, మే 22: కర్నూలి కన్ చతురంగం మూడవరౌండ్ మ్యాచీలలో ముఖ్యమైనవాటి ఫలితాలు దిగువ తెల్పబడినవి. (మొదట పేర్కొన్నవారు గెలుపొందినట్లు.)

డి. వి. రంగారావు: కె. వి. త్రివేదులు; సి. రాధాకృష్ణమూర్తి-ఎన్. ప్రభాకరరెడ్డి (డ్రా); కె. వెంకటరామన్: సి.ఎస్.ఆర్ శాస్త్రి; రెంటాల సుబ్రహ్మణ్యం: సి. ఎం. రొలాండ్స్; పి. భాస్కరరాజు - డి. వి. వెంకటరామన్ (డ్రా); వి. విశ్వేశ్వరశాస్త్రి: జి. కుటుంబరావు; ఎం. ఎస్. ప్రకాశరావు: వి. రామచంద్రన్; బిరెన్‌బోస్: పి. రాధాకృష్ణరెడ్డి.

ఉజ్బెక్ ఆటగానిపై ఆరన్ గెలుపు

అస్కాబాద్, మే 21: ఆసియా చతురంగ పోటీలలో ఆరవరౌండ్‌లో భారతజాతీయ ఛాంపియన్ ఎం. ఆరన్‌కు విజయం సిద్ధించింది.

ఉజ్బెకిస్థాన్ ఆటగాడు శ్రీ మాయాజన్ నుబిట్‌నోక్‌ను శ్రీ ఆరన్ ఓడించారు. ఒక సందర్భంలో ఆరన్‌కు ఘోరపరాజయం తప్పదనిపించింది. అప్పుడు ఆయన అతిసుచిన్నితమైన ప్రతిదాడులు సాగించి విజయం చేజిక్కించుకున్నారు.

దక్షిణ వియత్నామ్ అమెరికా జోక్యం

బ్రిటన్ రష్యాలకు చైనా విజ్ఞప్తి

హాంగ్ కాంగ్, మే 21: దక్షిణ వియత్నామ్‌లో అమెరికా ఆక్రమణ జోక్యాలను అరికట్టవలసిందిగా, జెనీవా సమావేశ సహాధ్యక్షులైన బ్రిటన్, రష్యాలను చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ నేడు కోరింది.

"లావోస్ సమస్యా పరిష్కారానికి శాంతి కాముక దేశాలు, ప్రపంచ ప్రజలు విస్తృత జెనీవా సమావేశ నిర్ణయాలను శ్రద్ధగా పరిశీలిస్తున్నప్పుడు, దక్షిణ వియత్నామ్‌లో ఆక్రమణ జోక్యాల చర్యలను అమెరికా ప్రభుత్వం ఉధృతం చేస్తున్నది.

తన ఆక్రమణ జోక్యాల విధానంవల్ల నిస్పృహ చెంది, ఇష్టము లేనప్పటికి విస్తృత జెనీవా సమావేశంలో అమెరికా తప్పని సరిగా పాల్గొనవలసి వచ్చింది. చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటించింది. ఈ ప్రకటనను సదరు చైనా వార్తా సంస్థ ప్రచురించింది.

కుటుంబ నియంత్రణపై కార్టూన్ వర్ణచిత్రం

న్యూఢిల్లీ, మే 18: కుటుంబ నియంత్రణవల్ల కలిగే లాభాలను విశదీకరించే ఒక కార్టూను వర్ణచిత్రాన్ని కేంద్ర సమాచార, ప్రసారశాఖల మంత్రిత్వశాఖలోని చలనచిత్ర విభాగం నిర్మించింది. ప్రజలు తమకుటుంబాన్ని ఆదర్శ కుటుంబంగా రూపొందించుకోవటానికి చేసుకునే ప్రణాళికలకు సహాయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలను కూడా ఈ చిత్రంలో పొందుపర్చారు.

ఈ చిత్రాన్ని రేపు విడుదల చేస్తారని అధికార వార్తా ప్రకటన వెల్లడి చేసింది. భారతదేశంలో జనాభా పెరుగుదల విపరీతంగా వుండటంవల్ల అది అభివృద్ధి ప్రణాళికలవల్ల లభించనున్నలాభాలకు అంతరాయం కల్గించే అపాయమున్నది. అందుకని ఈ చలనచిత్రాన్ని నిర్మించినట్లు అధికార వార్తా ప్రకటన తెల్పింది.

హనుమాన్ జంక్షన్ మార్కెట్

హనుమాన్ జంక్షన్, మే 21:

ధాన్యము:

అక్కుల్లు 75 కి॥ గ్రా.	27–25
దాళవా ఆరెలు 75 కి॥ గ్రా.	28–00
,, కరికెలు 75 కి॥ గ్రా.	26–00
,, బంగారుతీగలు 75కి॥ గ్రా.	28–00
,, కిచిడీ 75 కి॥ గ్రా.	29–00

బియ్యము:

దాళవా ఆరెలు 74 కి॥ గ్రా.	39–00
,, కరికెలు 75 కి॥ గ్రా.	40–50
,, బంగారుతీగలు 75కి॥ గ్రా.	48–00
పచ్చి అక్కుల్లు 1 రకం 111½ కి॥ గ్రా.	63–00
,, అక్కుల్లు 2రకం ,, ,,	61–00
పుష్పుడు అక్కుల్లుబియ్యం 75 కి॥ గ్రా.	50–00
నూకలు గండ్ర 111½ కి॥ గ్రా.	51–00
వేరుశనగకాయ 45 కి॥ గ్రా.	81–00
వేరుశనగనూనె 10 కి॥ గ్రా.	28–00
వేరుశనగపిండి 70 కి॥ గ్రా.	25–12

పుగాకు:

ఉత్తరాది పోటీపుగాకు 11కి॥ గ్రా.	40–00
ముల్లపల్లిడి ,, ,,	50–00
పొయి ,, ,,	27–00
తుక్కు ,, ,,	19–00

భారత ముస్లిం మహాసభ

ప్రధాన కార్యదర్శి ఖండన

న్యూఢిల్లీ, మే 22: భారత ముస్లిం శాసన సభ్యుల, పార్లమెంటు సభ్యుల మహాసభను ఏర్పాటుచేసే ప్రయత్నాన్ని విరమించుకో బడుతుందని వెలువడిన పత్రికా వార్తలను ఖండిస్తూ, ప్రతిపాదిత మహాసభ కార్యదర్శి శ్రీ మజ్‌హర్ ఇమామ్ (ఎం. పి) నేటి రాత్రి యిక్కడ ప్రకటించారు.

"మహాసభ ఏర్పాటును విమర్శించే వాళ్లు జమియత్-ఉల్-మా-ఇ-హింద్ సంఘం తీర్మానాన్ని పరిశీలించినట్లు లేదు.

ముస్లింల సాంఘిక, సాంస్కృతిక, పౌర సమస్యలను (మతస్థాయికి మించినవి) మాత్రమే ముస్లిం మహాసభ చర్చిస్తుంది. ముస్లింల కోర్కెలు తీర్చబడేట్లు చూడటం, వారి వ్యక్తిత్వం పటిష్టం చేయటం మహాసభ ఉద్దేశము. వివిధ మతస్థుల సుస్థిర సద్భావాన్ని కల్పించటము కూడా మహాసభ ఉద్దేశము" అని శ్రీ ఇమామ్ అన్నారు.

చినతాళపల్లిలో యానాదివాడ

విజయవాడ, మే 20: ముసునూరు పంచాయతీ సమితిలోని చినతాళపల్లి గ్రామంలో 25 కుటుంబాలకు ఒక్కొక్కరికి రు. 750 వంతున ప్రభుత్వ సహాయంతో యానాదికొలనీ నిర్మించారు. పల్లెర్లమూడి గ్రామంలో నూరు హరిజన కుటుంబాలకు మంచినీటి సరఫరా నిమిత్తం "టిబర్ హెడ్ టాంక్"ను ఏర్పాటు చేశారు.

విజయవాడ - ఏలూరురోడ్డు పైగల బొమ్మూలూరు గ్రామంలో రు 7 వేలు ఖరీదుతో కట్టిన ప్రాథమిక పాఠశాల భవనాన్ని జిల్లాకలెక్టరు యిటీవలనే ప్రారంభించారు. ముసునూరు గ్రామంలో నిర్మించిన సామూహిక మందిరం వలసపల్లికి వెళ్ళేరోడ్డుపై కట్టినప్పటికీ కలెక్టరు ప్రారంభించారు. పాఠశాలకయిన ఖర్చులో సగం భాగాన్ని గ్రామస్థులు, పంచాయతీ భరించారు.

కాంగ్రెస్‌లో చేరినందుకు ఉపవాస దీక్ష

పీలూగా, మే 22: ఈ పురపాలక సంఘంలోని ముస్లిం సంయుక్త కరంగ పార్టీ సభ్యులు పురపాలక సంఘం ఎదుట ఉపవాస దీక్ష ప్రారంభించారు. తమ పార్టీలోని ముస్లిం కాంగ్రెస్‌లో చేరినందుకు అసమ్మతిగా ఈ దీక్ష ప్రారంభించారు.

ఇటీవల పురపాలక సంఘం ఎన్నికలలో కాంగ్రెస్‌ను సమష్టిగా ప్రతిఘటించడానికి సోషలిస్టు, ప్రజాసోషలిస్టు జనసంఘపార్టీలు కొందరు స్వతంత్రులు కలిసి సంయుక్తకరంగ పార్టీని నెలకొల్పారు.

తరువాత ముస్లిం సభ్యులు కాంగ్రెసులో చేరారు. పార్టీలోని తితిమ్మా ఏడుగురు, కాంగ్రెసులో చేరిన సభ్యులు రాజీనామా ఇవ్వాలని కోరారు. కాని వారు రాజీనామా ఇవ్వలేదు. "అవకాశవాదులతో" తమ పార్టీకి సంబంధం మేర్పడినందున ఆత్మశుద్ధికోసం ఇప్పుడు ఈదీక్ష ప్రారంభించినట్లు వారు తెలియపర్చారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥1-50; సా॥ 7.
ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥1-30; సా॥ 6; రా॥ 9]

గురువారం, మే 25:

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-40(విజయవాడనుండి రిలే) 7-15 విజయవాడవలె 7-45 సంగీతశకలం 8-15 హిం. వా. 8-30 సంగీత పరిచయ కార్యక్రమం.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 శ్రీ సంసార్ 1-30 (విజయవాడనుండి రిలే) 2-00 పాండురంగ పరాశే: సితార్ 2-10 ఉ. వా. 2-20 హైదరాబాద్ బి వలె.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 మరాఠీ శ్రోతలకు 7-15 కలమ్-యి-షేర్ 7-30 రాష్ట్రాభివృద్ధి గోష్ఠి 7-45 మద్రాస్ నుండి రిలే.) 8-40 విరాసుసంగీతం 8-45 పాండురంగపరాశే: సితార్ 9-15 ఉ. వా. 9-30 అఖిలభారత రూపక కార్యక్రమం 10-00 పాండురంగ పరాశే: సితార్ 10-30 ప్రసారసమాప్తి.

హైదరాబాదు (బి)

(49.02 మీటర్లు)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె.

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 1-00 ఆర్. స్వామినాథన్ 1-30 ఎవలె 2-00 ఆర్. స్వామినాథన్.

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 వ వలె 9-15 లలిత సంగీత్ 9-30 ఎ వలె 10-30 ప్రసారసమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-40 భక్తి రంజని: రామదాసుకీర్తనలు 7-15 చెక్ హుస్సేన్ సాహెబ్: వాద్యస్వరం 7-45 సంగీత శకలం. 9-15 హిం. వా.

మ॥ 12-30 (హైదరాబాద్ నుండి రిలే) 1-00 చెక్ హుస్సేన్ సాహెబ్: వాద్యస్వరం 1-30 రేడియో కళాశాల విశ్వవిద్యాలయాలకు.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 (హైదరాబాద్ నుండి రిలే) 7-45 (మద్రాసునుండి రిలే) 8-40 లలిత సంగీతం 9-15 ఫిల్మ్ సంగీతం 9-30 (హైదరాబాద్ నుండి రిలే) 10-00 సంగీతనాటక గీతాలు 10-30 ప్రసారసమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళగానం 7-00 తుదిప్పాడల్ గళి 7-10 నేటి కార్యక్రమ వివరణ, 7-15 త. వా. 7-30 ఎస్.ఎల్, గానసరస్వతి 8-00 మధురగీతం.

మ॥ 1-00 మహిళా మండలి: స్త్రీల కార్యక్రమం 1-30 గానమంజరి కర్ణాటకందు 1-40 హిం. వా. 1-50 గీతమంజరి: సి. ఎస్. జయం 2-00 త. వా.

సా॥ 5-30 ఎమ్. కె. స్వామినాథపిళ్ళై: వాద్యస్వరం 6-05 ప్రాంతీయ శెయిదిగళ్ 6-15 (తిరుచ్చినుండి రిలే) 7-15 త. వా. 7-30 చంద్రబాబుతో పరిచయం 7-40 దు బా ష్ పీ డు 8-00 పాడిపయనువో ష్ 8-10 గీతిమంజరి 8-40 వాద్యసంగీతం 8 45 సంగీతమాల 9-00 సేలం జి. దక్షిణ 9 30 (తిరుచ్చినుండి రిలే) 10-00 సంగీతామృతం: రామానుజ అయ్యంగార్ 10-30 ప్రసారసమాప్తి.

మద్రాస్ (బి)

(211.8 మీటర్లు)

ఉ॥ 6-55 మద్రాస్ ఎ వలె 7-15 సంగీతమంజరి 7.30 ఎ వలె.

మ॥ 12-00 (తిరుచ్చి నుండి రిలే) 1-00 కదంబం 1-40 గానమంజరి 2-00 మధురగీతం.

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 5-50 స్థానిక ప్రకటనలు, 6-05 ఎ వలె 6-15 కార్యక్రమ వివరణ 6-20 శెయిదివిళక్కు: ఎస్. రామస్వామి 6-30 వీరంగనాయకి 7-15 వీణ, వయోలిన్: నిలయవిద్వాంసులు 7-45 ద్వారం వెంకటస్వామినాయుడు: వయోలిన్ 8-30 శ్రోతలు కోరినపాటలు 9-25 వాద్యసంగీతం 9 30 (హైదరాబాద్ నుండి రిలే) 10-00 ఎ వలె 10-30 ప్రసారసమాప్తి.

మార్కెట్ధరలు

హైదరాబాద్

హైదరాబాద్, మే 23: శ్రీ కొల్లూరు వీరయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

1 నన్నబియ్యం	66/78
2 దొడ్డబియ్యం	53/55
3 అక్కులు బియ్యం	55/59
4 నంబరు 19 బియ్యం	55/57
5 గొట్టిబియ్యం	50/51
6 నెం. 24 బియ్యం	66/67
7 జి. కె. కే. బియ్యం	62/65
8 బమిమ బియ్యం	57/60
9 కె 12బియ్యం	59/60
10 ఢిల్లీలోగాలుబియ్యం	59/60
11 తెల్ల జొన్నలు	37.50/41
12 దాస్తి జొన్నలు	29/3.50
13 పచ్చ జొన్నలు	33.50/34.50
14 వరుసు	95/97
15 కందులు	40.50/45.50
16 ఎర్ర కందులు	39/41
17 పెసలు	53/57
18 మినుములు	55/59
19 లంకలు	
20 శనగలు	46/47.50
21 ఉలవలు	33/34
22 బెల్లము	30.50/40
23 మిర్చి	95/156
24 చింతపండు	68/90
25 ఉలి గడ	8/12.50
26 గోధుమలు	50/57
27 ఎర్ర గోధుమలు	50/51
28 కుక్క గోధుమలు	52.50
29 కుసుమలు	48/53.62
30 నువ్వులు	145/155
31 ఇలాతి పలుకు చిన్నవి	80/90
32 ఇలాతి వన్నె పెద్దది	116
33 ఆముదాలు	66/66.50
34 పత్తిగింజలు	32.50/36.00
35 మానె	21.85/22
36 పెద్ద కందివన్నె	58/60
37 చిన్న కందివన్నె	52/53
38 పెసరవన్నె	75/76
39 శనగ వన్నె	70/75
40 సీ శనగవన్నె	55/57
41 మినవన్నె	54/56
42 లంక వన్నె	41/42
43 ధనియాలు	85/95
44 ఇలాతికాయ	78.00

బంగారు

అలబామాలో 18 మంది శ్వేతజాతీయుల అరెస్టు

రాజధానిలో "మార్షల్ లా"; నీగ్రోల గృహదహనానికి విఫలయత్నం

మాంగోమరీ (అలబామా), మే 23: అమెరికాలోని అలబామా రాష్ట్రరాజధాని మాంగోమరీలో వారాంతంలో జాతికలహాలు జరిగినప్పటి సందర్భంలో 18 మంది శ్వేత జాతీయులను అరెస్టుచేసినట్లు నిన్న తెలియవచ్చింది.

మొన్న రాత్రి వీరు రెండు యిళ్ళను నిప్పంటించడానికి ప్రయత్నించడమేకాక పోలీసుబారాలతో పెనులాడి యిబ్బందులు కలుగజేశారు.

రెండురోజుల క్రిందట అనంతరం ఆదివారం నాడు "మార్షల్ లా" అమలు జరచబడింది. నిన్న నగరంలో ప్రశాంతి నెలకొన్నది. అయినా ఉద్రిక్తత తగ్గలేదు. పాయుధులైన జాతీయరక్షక సిబ్బందులు, ఫెడరల్ దళాల వారు అల్లరులు జరిగిన ప్రాంతాలలో గస్తీ తిరుగుతూనే వున్నారు.

నీగ్రోనాయకుల రహస్య సమావేశం

లూథర్‌కింగ్ వెళ్లడి

మాంగోమరీ (అలబామా), మే 22: నీగ్రోనాయకులు రహస్యంగా నేడు సమావేశమై పరిస్థితిని చర్చించనున్నట్లు శ్వేతశ్వేతేతరజాతులవ్యక్తిప్రబోధించే నీగ్రో ప్రముఖుడు రెవరెండ్ మార్టిన్ లూథర్ కింగ్ వెల్లడించారు. నేటి ఉదయం ఆయన చర్చినుంచి బైటకు వచ్చారు రాత్రిల్లా శ్వేతజాతి దుండగులు చర్చి చుట్టుముట్టి వున్నారు. పైనికులు వచ్చి ముట్టడి పరిస్థితిని తప్పించారు.

నీగ్రోల స్వాతంత్ర్యోద్యమానికి చెందిన కార్యకర్తలు గత శనివారం నాడు యిక్కడకు రాగానే ఆ జాతి కలహాలు ప్రారంభమైనవి. వాటిలో 31 మంది తీవ్రగాయులైనారు.

చర్చిలో నీగ్రోల దుర్భర నివాసం

మాంగోమరీ,(అలబామా), మే 22: నాడాపు వెయ్యిమంది నీగ్రోలు కాపిటల్ చర్చిలో దాక్కొని ప్రాణాలు నష్టపోకుండా పెట్టుకొని రాత్రిల్లా ప్రార్థనలు జరుపుతూవున్నారు. శ్వేతజాతి మూకలు చర్చి చుట్టూచేరి నీగ్రో వ్యతిరేక నినాదాలు, ప్రదర్శనలు జరిపాయి. పాయుధులైన పోలీసులు వారిని కాపాడగానే అల్లరులు విరామించారు.

800 మంది పట్టే చర్చిలో వెయ్యిమంది నీగ్రోలు రాత్రికి తలదాచవలసి వచ్చింది శనివారంనాడు బస్సులో యిద్దరు పట్టుకు వచ్చిన "నీగ్రో స్వాతంత్ర్యోద్యమ కార్యకర్తలు 18 మందికూడా చర్చిలోనే కాలం గడిపారు వీరు మాంగోమరీలో కాలుపెట్టగానే అల్లరులు ప్రారంభమైనవి.

నీగ్రో మతప్రచారకుడు రెవరెండ్ మార్టిన్ లూథర్ బాధలను విసేందుకై వారు చర్చిలో ఆదివారంరాత్రి గుమిగూడారు తెల్లవారితే సోమవారమునగా సాలుగు గంటలకు పోలీసు రక్షణలో వారిని ఇళ్ళకు పంపివేశారు. రాత్రివేళల జాతీయ రక్షికదళాలు "నిర్బంధితులకు" కాఫీ, ఎండుపండ్లు పట్టియిచేశారు.

జాతి దురహంకారులైన క్లూక్లక్స్ కానతో గంజేళ్ళక్రితం వివాహపడిన ఒక శ్వేతజాతీయుని యింటిపైన, ఒక నీగ్రో యింటిపైన అగ్నిగోళాలు విసిరేందుకు పోయవారం ఉదయం ప్రదర్శకులు ప్రయత్నించారుకాని లాభం లేకపోయింది

కెనెడీ తన దళాలను ఉపసంహరించాలి

అలరులకు ఆయనే కారకుడని గవర్నర్ విమర్శ

మాంగోమరీ (అలబామా), మే 22: అలబామాలో జాతికలహాలకు దాంతీసే చర్యలను అమెరికా కేంద్రప్రభుత్వం ప్రోత్సహించిందని అలబామా గవర్నర్ శ్రీ జాన్ పాటర్సన్ నేడు విమర్శించారు. అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ అలబామాకు పంపిన సాయుధబలాన్ని ఉపసంహరించుకోవాలనికూడా ఆయన గట్టిగా కోరారు.

"అలబామా వ్యవహారాలలో వేలు పెట్టేందుకు ఈ సాయుధబలం ఇక దయ చేయవచ్చు" అని ఆయన పేర్కొన్నారు.

1960 లో అధ్యక్ష ఎన్నికలలో కెనెడీ తరపున ప్రచారం చేసిన తొలి దక్షిణరాష్ట్ర గవర్నరులలో ఈయన ఒకరు. అలాంటి పాటర్సన్ నేడు శ్రీ కెనెడీకి పరాధరి ఒక తింతి పంపుతూ కేంద్ర సాయుధబలం అలబామాలో తిష్ట వేసేందుకు పట్టుకొని రాజ్యాంగంకాని అంగీకరించదన్నారు.

రాష్ట్ర శాసనాలను రాష్ట్రాలే అమలు పరచుకోగలవని, కేంద్రపోక్షం హర్షదాయకంకాదని కూడా శ్రీ కెనెడీకి సువిదితం చేశారు. కేంద్రప్రభుత్వం వైఖరి అల్లరి విద్యార్థులు రాష్ట్ర చట్టాలను ఉల్లంఘించడానికి ప్రోత్సహించిందన్నారు.

జాతి వివక్షత వ్యక్తులపైన కేంద్రం గట్టి చర్య తీసుకోవలసిన రాష్ట్ర ప్రభుత్వాలు తమ చట్టాలను అమలు పరచవలసిన క్లిష్టపరిస్థితిలోనే యిందని తెలియజేశారు.

"మా అభీష్టాలకు విరుద్ధంగా, మేము కోరకుండానే మీరు పంపిన సాయుధ బలాన్ని, ఇతర ఏజెంట్లను ఉపసంహరించుకోవలసిందని అలబామా గవర్నర్ గాను, రాష్ట్ర ప్రజాప్రతినిధిగాను మిమ్ములను కోరుతున్నాను" అని శ్రీ పాటర్సన్ శ్రీ కెనెడీకి పంపిన టెలిగ్రాములో పేర్కొన్నారు.

పంత్ కొడుకు ఓటమి

లోక్‌సభకు స్వతంత్ర అభ్యర్థి ఎన్నిక

లక్నో, మే 22: సుల్తాన్‌పూర్ నియోజకవర్గంనుంచి లోక్‌సభకు జరిగిన ఉపఎన్నికలో, స్వతంత్రపక్షం అభ్యర్థి, 85 ఏళ్ళ వృద్ధుడు, శ్రీ గణపత్ సహాయ్, కీ. శే. గోవిందవల్లభ్ పంత్ కొడుకు (29 ఏళ్ళు) కె. సి. పంత్‌ను ఓడించారు. శ్రీ సహాయ్‌కు కమ్యూనిస్టుపక్షం మద్దతు నిచ్చింది.

ఈ పోటీలో శ్రీ సహాయ్, కాంగ్రెసు జనసంఘ అభ్యర్థులు పాల్గొన్నారు. శ్రీ సహాయ్ 1129 వోట్ల తేడాతో విజయాన్ని చూరగొన్నారు. శ్రీ గోవింద్ మాలవ్యా మృతివల్ల ఏర్పడిన ఖాళీని పూరించటానికి ఈ ఉపఎన్నిక జరిగింది. ఎన్నికలు మే 19, 21 తేదీలలో జరిగాయి. ఫలితం నేటి సాయంకాలం ప్రకటింపబడింది.

శ్రీ సహాయ్, ఉత్తరప్రదేశ్ కిసాన్ సభ అధ్యక్షుడు. గత సర్వఎన్నికలవరకు యు.పి. శాసనసభ్యుడుగా వుండేవారు. 1957 లో వారు కాంగ్రెసుకు రాజీనామాఇచ్చారు. ఇందుకు కారణం వారికి కాంగ్రెసు టిక్కెట్టు లభించకపోవటమే. శ్రీ సహాయ్ కుమారుడు, శ్రీ కున్వర్ కిషన్ శాసనసభ్యుడు, సుల్తాన్‌పూర్ తాలూకా కాంగ్రెసు సమితి అధ్యక్షుడు.

కెనెడీ కృశ్చేవ్ సమావేశ సన్నాహాలు

వియన్నాకి అమెరికన్ సోవియట్ బృందాల రాక

వియన్నా, మే 22: వచ్చేవారం వియన్నాలో జరుగనున్న కెనెడీ - కృశ్చేవ్ సమావేశానికి ఏర్పాట్లు చేయటానికిగాను ఒక సోవియట్ బృందం నేడు విమానంలో ఇక్కడికి వచ్చింది.

ప్రభుత్వ భద్రతాశాఖాధికారి జనరల్ ఎం. వి. జఖారోవ్ ఈ బృందానికి నాయకత్వం వహించారు. ఆయన నేడు ఆస్ట్రియన్ అధికారులతో భద్రతఏర్పాట్లను గురించి సంప్రతింపులు జరిపారు.

అధ్యక్షు భవనపు పత్రికా కార్యదర్శి శ్రీ పియోట్రెనాలింజర్ నాయకత్వాన ఒక అమెరికన్ బృందం కూడా నేటి రాత్రి విమానంలో ఇక్కడికి చేరింది.

ఇక్కడ ఉన్న అంతర్జాతీయ అణుశక్తి సంస్థ ఒక ప్రకటనచేస్తూ జరుగనున్న అగ్రనాయకుల సమావేశానికి గాను తన సాంకేతిక సంపత్తిని కార్యాలయబలగం యావత్తునూ ఆస్ట్రియన్ ప్రభుత్వానికి అప్పగించగలవని పేర్కొన్నది.

న్యూఢిల్లీ, మే 22: కేంద్ర కార్మికమంత్రి, శ్రీ జి. ఎల్. నంద ఇవాళ అఖిల భారత రైల్వే ఉద్యోగుల సంఘప్రతినిధి, శ్రీ టీ. ఆర్. ఆల్వారిస్‌తో ప్రభుత్వోద్యోగుల కోర్కెలనుతీర్చడం విషయంలో ఒక సమిష్టి రాజీ సంఘాన్ని ఏర్పాటు చేయటంపై ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలగూర్చి చర్చించారు.

దక్షిణ కొరియా సైనిక ప్రభుత్వం

కొన్ని పరతులపై అమెరికా గుర్తింపు

సియోల్ (దక్షిణకొరియా), మే 21: దక్షిణ కొరియా కొత్త సైనిక ప్రభుత్వాన్ని, కొన్ని పరతులపై అమెరికా దౌత్య ప్రతినిధులు నేడిక్కడ అమోదించారు.

గత మంగళవారంనాటి సైనిక విప్లవ సందర్భంగా ప్రధాని డా॥ చాంగ్ ప్రభుత్వం పట్టుబడ్డమైనదని బలపరుస్తూ ఇక్కడి అమెరికా ప్రతినిధి ప్రకటించారు. కొత్త సైనిక ప్రభుత్వానికి లెఫ్టినెంట్ జనరల్ చాంగ్ నాయకత్వం వహించారు.

రాజీనామాను ప్రకటించిన 20 గంటల తరువాత తిరిగి తమ పదవిని అంగీకరించిన అధ్యక్షుడు శ్రీ పోషన్ యున్ నేటి పదవీ స్వీకారోత్సవానికి హాజరుకాలేదు.

సమితితోను, మిత్ర దేశాలనుకలతో సంబంధాలను పటిష్టం చేస్తామని కొత్త మంత్రివర్గం ప్రారంభోత్సవ ప్రకటనలో పేర్కొన్నది. కాని పౌర ప్రభుత్వానికి తిరిగి అధికారమిచ్చే ప్రసక్తి అందులో లేదు.

పౌర ప్రభుత్వానికి సాధ్యమైనంతత్వరలో తిరిగి అధికారం యిస్తామని సైనికమండలి హామీ నిచ్చిందని అమెరికా దౌత్య ప్రతినిధులు చెబుతున్నారు.

అరెస్టయిన ప్రధాని డా॥ చాంగ్ పైకాని, ఆయన క్రింద పనిచేసిన అధికారులపైకాని సైనికమండలి ప్రతీకార చర్యతీసుకోదనిభావించామనిఅమెరికా దౌత్య ప్రతినిధి కార్యాలయాధికారి చెప్పారు.

పౌర వ్యవసాయ దాగులకు, బీదలైన నగర వాసులకు సహాయంచేయడానికి 16,00 000 (అమెరికన్) డాలర్లను వినియోగాన్ని ప్రారంభించింది. ఈ మొత్తాన్ని యిప్పుడు రద్దు చేయబడిన 'జాతీయ శాసనసభ' కార్యకలాపాలకుగాను బడ్జెటులో డా॥ చాంగ్ ప్రభుత్వం కేటాయించి వుండినది.

పోలీసులు 'నకిలి శాల'లపై దాడులు జరిపి చేలమంది వ్యభిచారులను అరెస్టు చేశారు. నకిలి శాలల ప్రాపకులు 40 మందిని సైనిక న్యాయస్థానాల ముందుంచారు.

పెద్దాపురం మున్సిపాలిటీ కలక్షనుసిబ్బంది 1960-61 సంవత్సరమునకు నూటికి నూరుపాళ్లు వసూలుచేసిన సందర్భములో మున్సిపల్ చైర్మన్ శ్రీ మువ్వన రామారావు. కమీషనరు శ్రీ బి. వీరయ్య సిబ్బందిని అభినందించారు.

సిల్చార్‌లో ప్రభుత్వ కచ్చేరీల పని బంద్

సంగ్రామపరిషత్తుచే తిరిగి పికెటింగ్: పోలీసుకాల్పులకు జిల్లాకాంగ్రెస్ నిరసన

సిల్చార్, మే 22: సిల్చార్‌లోని కరీంగంజ్ 'హై'లాకండి తదితర సబ్-డివిజన్ కేంద్రాలలోని అనేక కార్యాలయాలలో కచార్ సంగ్రామ్ పరిషత్తు వారి పికెటింగ్ ఫలితంగా పని దాదాపు స్తంభించిపోయింది.

రెండురోజుల తరువాత సంగ్రామ పరిషత్తు వారు నేడు తిరిగి పికెటింగ్ ప్రారంభించారు.

బెంగాలీ భాషనుకూడ అస్సాంలో అధికారభాషగా ఆమోదింపచేయాలనే ఉద్దేశ్యంతో సంగ్రామ్ పరిషత్తు ఆందోళన జరుపుతున్నది.

నగరంలో ఎక్కడా ఏవిధమైన దుస్సంఘటనా జరుగలేదని అధికార వర్గాలద్వారా తెలియవచ్చింది.

144 సెక్షన్ ఉల్లంఘించినందుకు గానీ, పికెటింగ్ చేసినందుకు గానీ ఎవరినీ అరెస్టుచేయలేదు.

మే 19 వ తేదీన పోలీసు కాల్పులు జరిగిన వెంటనే విధించిన కర్ఫ్యూను అధికారులు నేడు సడలించారు.

పరిస్థితి ఇంకా ఉద్రేకంగానే ఉందనీ సైనికులు వీధులలో గస్తీ తిరుగటం కొనసాగించగలరనీ అధికార వర్గాలు పల్లడించాయి.

తింతి-తిపాలా టెలిఫోన్ కార్యాలయాలవద్ద పికెటింగ్ జరుగలేదు. ఆ కార్యాలయాలు మామూలుగా పని చేస్తున్నాయి. పురపాలక సంఘ కార్యాలయంవద్ద పికెటింగ్ జరుగక పోయినా ఏ ఉద్యోగీ పనికి హాజరు కాలేదు.

ఈ పరిస్థితి ఇలా ఉండగా కాటిగోరా నియోజకవర్గ ఉపఎన్నికకు కాంగ్రెసు అభ్యర్థి పోటీచేయరాదని సిల్చార్ జిల్లా కాంగ్రెసు కార్యవర్గం నేడు నిర్ణయించింది. శ్రీ హేమ్ చంద్రచౌధురీ మరణంవల్ల ఈ నియోజకవర్గానికి ఉపఎన్నిక జరుగనున్నది.

పోలీసులు సైనికులు అతిగా వ్యవహరించినందువల్ల జిల్లాలో ఏర్పడిన విపరీత పరిస్థితుల దృష్ట్యా ఈ ఉపఎన్నికలో పోటీ చేయరాదని జిల్లా కాంగ్రెస్ సంఘం కార్యవర్గం భావించింది.

19 వ తేదీన పోలీసులు జరిపిన కాల్పులు చాల ఘోరమైనవనీ ఈ కాల్పులను ఒక సుప్రీంకోర్టు న్యాయమూర్తి ద్వారా విచారణ చేయించాలనీ, మరణించినవారి బంధువులకు తగు పరిహారం ఇవ్వాలనీ జిల్లా కాంగ్రెస్ కార్యవర్గం నేడు అత్యవసర సమావేశం జరిపి నిర్ణయించింది

కచార్ జిల్లాలోని కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యుల భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించటానికి మే 29 వ తేదీన హైలకండిలో మూడు జిల్లా కాంగ్రెస్ సంఘాల కార్యవర్గాల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

కాంగ్రెస్ అధ్యక్షుని ఆదేశం

సిల్చార్, కరీంగంజ్ హైలకండీ జిల్లా కాంగ్రెస్ సంఘాల అధ్యక్షులకు అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి ఒక తంతి సందేశం పంపుతూ కాంగ్రెస్‌వాదులు సంగ్రామ పరిషత్ ప్రారంభించిన ఆందోళనలో పాల్గొనరాదని ఆదేశించారు.

మే 19 వ తేదీన జరిగిన కాల్పుల సందర్భంగా 77 మందిని వైద్యశాలలో చేర్చారు. వీరిలో 55 మందికి తూటాల వల్ల గాయాలు తగిలాయి.

సిల్చార్ కాల్పులలో మరణించిన వారి అస్థికలను నేడు కరీంగంజ్ లో ఊరేగించారు. మౌనంగా ప్రశాంతంగా సాగిన ఈ ఊరేగింపులో స్త్రీలతో సహా 40 వేలమందిపైగా పాల్గొన్నారు. కరీంగంజ్ లోని వివిధ ప్రాంతాలలో పికెటింగ్ నేరానికి అరెస్టయిన 90 మంది సత్యాగ్రహులనూ విచారించి కోర్టులేచే వరకూ శిక్ష విధించారు.

డివిజనల్ కమీషనర్ విజ్ఞప్తి

సిల్చార్ ప్రాంత డివిజనల్ కమీషనరు శ్రీ బి. ఎల్. సేన్ నేడు ఒక ప్రకటనలో నిరాధారమైన వార్తలను ప్రచురించటంలో పత్రికల వారు నిగ్రహంతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

కచార్ జిల్లాలో మామూలు పరిస్థితుల ఏర్పడగానే పోలీసు కాల్పులతో సహా మే 19 వ జరిగిన సంఘటనలపై న్యాయ విచారణ జరుపటానికి ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన అన్నారు.

మే 19 వ తేదీన జరిగిన కాల్పులకు ఒక కలక్టర్ పత్రిక కాల్పులు జరుపమని అస్సామీ అధికారి ఆజ్ఞ ఆదేశం ఇచ్చిందనీ, నిజానికి కాల్పులు జరుపమని ఏ అస్సామీ అధికారి కానీ అస్సామీ మేజస్ట్రేటు కానీ ఆజ్ఞ ఇవ్వలేదనీ, పోలీసులే తమపైబడుతున్న గుంపులపై ఆత్మసంరక్షణార్థం కాల్పు జరిపారనీ ఆయన అన్నారు.

అస్సామీ పోలీసులు ఒక పోలీసు శకటం నుండి హఠాత్తుగా క్రిందికి దూకి శకటానికి నిప్పు అంటించారని ఒక పత్రిక ప్రకటించిన వార్త నిరాధారమని ఆయన అన్నారు.

అస్సాం కాంగ్రెస్ అధ్యక్షుని విజ్ఞప్తి

అస్సాం ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సిద్ధినాథ్ శర్మ నేడు గౌహతినుండి ఒక ప్రకటన చేస్తూ సిల్చార్‌లో గత శుక్రవారం నాడు జరిగిన పోలీసు కాల్పుల ఎడల తమ తీవ్ర సంతాపాన్ని తెలియచేశారు.

ఈ కాల్పుల సందర్భంగా మృతుడైన కుటుంబాలకు హార్దదయపూర్వక మైన సానుభూతి' అని శ్రీ సిద్ధినాథ్ శర్మ అన్నారు.

ప్రజలంతా-ముఖ్యంగా కచార్ జిల్లా కాంగ్రెసువాదులు శాంతి పునరుద్ధరణకు తీవ్రంగా కృషిచేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

సంగ్రామ పరిషత్ ధోరణికి లాల్ బహదూర్ నిరసన

న్యూఢిల్లీ, మే 22: బెంగాలీ భాషను అస్సాంలో అదనపు అధికారభాషగా సంతరింపచేయటానికి కచార్ జిల్లా సంగ్రామ పరిషత్ అనుసరిస్తున్న విధానాన్ని కేంద్ర దేశీయాంగ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు నిరసించారు.

అస్సాం ప్రజలయెడల సానుభూతిని ప్రకటిస్తూ స్వతంత్ర ప్రజాస్వామ్య దేశంలో కోరికలు సిద్ధింపచేసుకోవటానికి ఊరేగింపులు, శాసనోల్లంఘన హింస అనుసరణీయం కావని శ్రీ శాస్త్రి అన్నారు. కొన్ని సమయాలలో ప్రజలు క్రమశిక్షణారహితమైన పరిస్థితిని సృష్టిస్తారని అంటూ ఈ పరిస్థితిని ఏ ప్రభుత్వమూ సహించజాలదని శ్రీ శాస్త్రి అన్నారు.

అవినిగడ్డ మున్సబు కోర్టు

బందరు, మే 21: నందిగామ తాలూకా అవినిగడ్డలో గత సంవత్సరం ఆగిపోయిన తాత్కాలికంగా ఏర్పాటు కాబడ్డ మున్సబ్ కోర్టును, మరో ఆరు నెలలు అక్కడే వుంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు పంపినట్లు తెలుస్తున్నది.

ప్రకటన

'యేసుక్రీస్తు నిన్న, నేడు ఎన్నడుమార్పుచెందనివారై ఉన్నారు'

సహోదరులు పాలాసీర్ లారి గారు

ముద్రాసు మూర్తాక్కెటు వెనుక ఎస్. ఐ. ఎ. ఎ. మైదానంలో 5-6-61 నుండి 4-7-61 వరకు 'ఆత్మ పునరుద్ధారణ సమావేశములు' జరుపుదురు

సమావేశం ప్రతిదినం సా॥6గంటలకు ప్రారంభమగును. వ్యాధిగ్రస్తులకొరకు సమావేశములో యేసుక్రీస్తు నామములో విశేషముగా జరింపబడును. అందరిని సమావేశమునకు ఆహ్వానిస్తున్నాం

విరేచనము క్రమంగా లేనప్పుడు

లాక్సిల్ వాడండి

చాకలేట్ మాదిరి తక్కగా, రుచిగా ఉండు విరేచన ఔషధము

బెంగాల్ కెమికల్ కలకత్తా: బొంబై: మద్రాసు

మద్రాసు స్టేట్‌కు డిస్ట్రిబ్యూటర్లు: M/S. ఆర్. ఎల్. గాంధర్ & కో; 59, బందర్ వీధి, మద్రాసు.

ఆంధ్ర స్టేట్‌కు డిస్ట్రిబ్యూటర్లు: M/S. సత్యనారాయణ ఫార్మసీ. కుమ్మరివీధి, విజయవాడ-1 & విజయనగరం.

నూతనమైన... పామాలివ్ లవెండర్ టాల్క్

లవెండర్ సుగంధము, లావణ్యమునకు... సౌందర్యారాధకులకు పేరొందిన ఆ పరిమళము ఇప్పుడు మీకు ప్రియమైన పామాలివ్ టాల్క్‌లో మిళితమైవున్నది. ఆ మన్నికగల ఈ టాల్క్ పొడవు మీ దేహమంతటనూ విస్తరించి, రోజంతయూ సువాసనను ఉత్సాహముగలదిగ, పరిమళభరితముగను ఉంచును.



ASP/TL-4 TEL

అమెరికాలో గత్తిపుడు యిబ్బందిపడుతున్న రహస్యం

పాపా, రేపటి పార్టీ విషయమే నాకు చాలా ఆందోళన కలిగిస్తున్నది. ఆరేమి అర్థోగాని, వాళ్ళంతా ఎప్పుడూ దాగుండడు.

బంగారు వరకు వరకూ, నేను వచ్చి సహాయం చేస్తాను గా. ఈ లోపు వంటకు కావలసినంత తుషార్ తెప్పించి వుంచు.

మరునాడు పాపా చేసిన సహాయానికి ధన్యవాదాలు

మీ రిచ్చిన పార్టీకి నా హృదయ పూర్వక ధన్యవాదాలు. అపార వర్ణాంపిన్ని అమోఘంగా నున్నాయి.

నాకు చాలా సంతోషం మరుగైన వంటకాల తయారీలో గల రహస్యాన్ని పాపా నాకు నేర్పింది. అదే తుషార్.

తుషార్

పిండిమిశ్రమం కలిగియున్న పదార్థము (సి, డి, కలిపియుంచి కలిగియున్నది)

తుంగభద్రా యిండస్ట్రీస్ లిమిటెడ్, కర్నూలు.



గంటల పంచాంగం

శ్రీప్లవనామ సం॥ అధిక జ్యేష్ఠ శు॥ నవమి
1961 సం॥ మే 24 బుధవారం
బు॥ నవమి ప. 12-58; పూర్వఫల్గుణీ ప. 11-10; వర్జ్యం సా. 6-58 ల 8-42 కు.
గు॥ దశమి మే 25 గురువారం
గు॥ దశమి ప. 2-20; ఉత్తరఫల్గుణీ ప. 1-13; వర్జ్యం రా. 10.8 ల 11-44 కు.

ఆంధ్రపత్రిక

ఒకరోజయినా యొప్పరించిన
కవకవర యత్నియము తన మనంబున కగు బా
ధ్యతనంత పని సేయుటకు
కవకాశంబగు పరమధర్మపథము తెల్లమ్.
(మహాభారతము)

శ్రీప్లవనామసం॥ అధిక జ్యేష్ఠ శు॥ నవమి
బుధవారం

ఆల్జీరియా

ఆల్జీరియా సమస్యను గురించి ఎ వి య న్ లో ప్రారంభమైన సమాలోచనలు-సుఖాంతంఅవుతాయో, లేక, విషాదాంతంగా పరిణమిస్తాయో ఇప్పుడు చెప్పడం కష్టం. ఎందుచేతనంటే ఇక్కడ ఫ్రాన్సు ఒక చిన్న తప్పుచేసింది. ఆల్జీరియా "తాత్కాలిక ప్రభుత్వ" ప్రతినిధులతో యుద్ధవిరమణను గురించి, ఆల్జీరియా భవిష్యత్తును గురించి మంతనాలకు దిగి వారితో ప్రమేయం లేకుండా తానై యుద్ధవిరమణను ప్రకటించింది. ఇది ఆల్జీరియా జాతీయవాదులలో ఫ్రాన్సుపట్ల అనుమానాలు బయలుదేరడానికి కారణమైంది. ఇందుకు కారణం లేకపోలేదు. ఫ్రాన్సు ఈ సమాలోచనలకు ఏచ్ఛికంగా దిగడం లేదు ఆల్జీరియా జాతీయవాదులు ఆరు సంవత్సరాలుగా వేలకొలది ఫ్రెంచి సైన్యాన్ని, నిలువరించి పోరాటం సాగించిన కారణం చేత ప్రారంభిస్తున్నది. అప్పుడు యుద్ధవిరమణ అన్నది ఏకపక్ష నిర్ణయంగా ఏర్పడేందుకు లేదు. ఇదుపక్షాలు మాట్లాడుకొని నిర్ణయించుకోవాలి. అట్లా చేయక ఫ్రాన్సు తానై వ్యవహరించడంచేత, ఆల్జీరియా జాతీయవాదులలో చీలికలు తీసుకొని రావడం కోసమేగాక, ఆల్జీరియా జాతీయవాదుల ప్రతిపత్తిని కించపరచడానికి కూడా ఇట్లా చేస్తున్నదని అర్థం చేసుకొనవలసివస్తున్నది.

అదీగాక, ఈ సంభాషణలు ప్రారంభం కావడానికి ముందు ఫ్రాన్సు ఇంకోపని కూడా చేస్తానని ప్రకటించింది. ఆల్జీరియాలో నిజానికి ఎంతమంది జాతీయవాదులు ఫ్రెంచి జైళ్లలో మగ్గుతున్నారో చెప్పడం ఎవ్వరికైనా కష్టమే అయితే ఈ సంఖ్య కొన్ని వేలల్లో వుంటుంది అన్నది నిర్వివాదమైన విషయం. వారిలో ఒక్క 6 వేల మందిని ఫ్రాన్సు వదిలిపెడతానంటున్నది. ఇదికూడా జాతీయవాదులతో సంప్రదించి చేసిన నిర్ణయం కాదు. వదిలిపెడితే రాజకీయ ఖైదీలను అందరినీ వదిలిపెట్టాలి. లేదా, ఆ ఖైదీల వ్యవహారం కూడా మంతనాలకు వదిలిపెట్టాలి; అట్లా చేయక కొంతమందిని వదిలిపెట్టడానికి మాత్రం నిర్ణయించుకొనడం అది కూడా ఏకపక్ష నిర్ణయం కావడం, జాతీయ వాదులలో ఫ్రెంచి ఉద్దేశాలపట్ల అనుమానాలకు కారణం అవుతున్నది.

ఇక్కడ ఇంకో విషయం కూడా వుంది. 1956లో ఫ్రాన్సు కొంతమంది జాతీయవాద ఆల్జీరియన్ నాయకులను—మహమ్మద్ బీస్ కేలా తో స హా — అరెస్టుచేసింది. ఆ అరెస్టుసంగతి ఒక కథ. ఈ నాయకులు ఒక విమానంలో పోతూవుంటే వారి విమానాన్ని బలవంతంగా క్రిందకు దింపి, వారిని పట్టుకున్నది. ఇప్పుడు ఫ్రాన్సు వారిని విడుదలచేస్తానడంలేదు; ఇంకో మంచి చోటుకు మారుస్తానంటున్నది. ఇదికూడా ఫ్రాన్సు—ఆల్జీరియా సంబంధాలు బాగుపడటానికి శుభసూచకంగా లేదు.

పోతే, ఆల్జీరియాకు స్వయం నిర్ణయాధికారాన్ని ప్రసాదించడం విషయంలో ఫ్రాన్సు ఉద్దేశాలను ఇప్పుడు ఎవ్వరూ శంకించడంలేదు. కాని, ఆ స్వయం నిర్ణయాధికారాన్ని ఎట్లా ప్రసాదిస్తారు? ఎప్పుడు ప్రసాదిస్తారు? అన్నదే ప్రశ్నగా వున్నది. అదీగాక, ఫ్రెంచి ప్రతిపవాదులను జనరల్ డీగాల్ ఇంకా పూర్తిగా అణచివేయలేదు. ఈ ప్రతిపవాదులు ఇంతవరకు ఆల్జీరియా స్వయం నిర్ణయాధికారానికి, స్వాతంత్ర్యానికి అడ్డుపడుతూ వచ్చారు. కొన్ని సందర్భాలలో ఫ్రాన్సుకు అప్రతిష్ఠ తెచ్చేరీతిగా కూడా ప్రవర్తించారు. ఇప్పుడు పూర్వంలాగా కాకపోయినా, మరో విధంగా వీరు జనరల్ డీగాల్ నిర్ణయాలకు అడ్డుపడరని ఎక్కడా లేదు. ఆల్జీరియా జాతీయవాదులు ఈవిషయాన్ని కూడా మనస్సులో పెట్టుకునే వ్యవహరిస్తున్నారు.

ఇంకో విషయం ఏమిటంటే, ఆల్జీరియాకు స్వయం నిర్ణయాధికారాన్ని దత్తంచేయడానికి ఫ్రాన్సు ఇంకా మరతులు పెడుతూనే వున్నది. ఈ స్వయం నిర్ణయాధికారాన్ని ప్రజలు తేల్చాలి అంటున్నది. ఇది అర్థంలేనిమాట. ఆల్జీరియాప్రజలు ఇప్పటికే ఆరుసంవత్సరాలుగా వేలకొలది ఫ్రెంచి సైన్యాన్ని, నిలువరించి పోరాటం సాగించిన కారణం చేత ప్రారంభిస్తున్నది. అప్పుడు యుద్ధవిరమణ అన్నది ఏకపక్ష నిర్ణయంగా ఏర్పడేందుకు లేదు. ఇదుపక్షాలు మాట్లాడుకొని నిర్ణయించుకోవాలి. అట్లా చేయక తేల్చే ఎన్నికలు ఫ్రెంచి అధ్వర్యంలో జరిగి కూడా లాభం లేదు. మరి సమితి అధ్వర్యంలో వీటిని జరపడం మంచిదని గత సమితి సర్వసభ్యసమావేశంలో ఆసియా, ఆఫ్రికా రాజ్యాలు సూచించగా అందరు ఫ్రాన్సుగాని, ఫ్రాన్సు మిత్రులు గాని ఆమోదించలేదు. కాబట్టి ఇది ఫ్రాన్సు అనుకున్నట్లు తేలే సమస్యకాదు. ఫ్రాన్సు ఇప్పుడు చేయవలసినపని ఒక్కటే. ఆల్జీరియా "తాత్కాలిక ప్రభుత్వాన్ని"గురించడం; ఆ"ప్రభుత్వానికి" అధికారాన్ని అప్పగించడం; అప్పుడు బ్రిటిష్ కామన్ వెల్తు పద్ధతిని ఆల్జీరియాతో ఫ్రాన్సు సంబంధాలు పెట్టుకోవచ్చు. ఇంతకన్నా ఇతర మార్గాన్ని ఫ్రాన్సు అనుసరించే పక్షంలో, ఆల్జీరియాలో శాంతి ఏర్పడడం కష్టం అవుతుంది.

"శ్రీ దయాళ్ కాంగోకు ఇప్పట్లో తిరిగి వెళ్ళరు"

సమితి ప్రతినిధి వెల్లడి

సమితికార్యాలయం, న్యూయార్కు, మే 22: కాంగోలో సమితి ప్రత్యేక ప్రతినిధి శ్రీ రాజేశ్వరదయాళ్ లియోపాల్డ్ విల్లీకి వెంటనే వెళ్ళడం లేదని సమితి ప్రతినిధి ఒకరు నేటిరాత్రి యిక్కడ తెలియచేశారు.

గత రెండు నెలలుగా న్యూయార్కులో వుంటున్న శ్రీ దయాళ్ కాంగోకు వచ్చేబుధవారం వెడతారని వార్తాపత్రికలలో వచ్చిన వార్తలపై వ్యాఖ్యానించమని అడగ్గా పై విషయాన్ని ఆ ప్రతినిధి తెలియబరిచారు.

శ్రీ దయాళ్ కాంగోకు తిరిగివస్తే, తమప్రభుత్వం సమితితో చేసుకున్న ఒప్పందాలన్నింటినీ తెగతెంపులు చేసుకుంటుందని కాంగో అధ్యక్షుడు శ్రీ కసవుబు చెప్పినట్టు తెలుస్తోంది.

కొత్తగూడెంలో ఎరువుల ఉత్పత్తి 1964 లో ప్రారంభం

ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రత్యేక కంపెనీ స్థాపించనున్నట్లు హరిశ్చంద్రప్రసాద్ వెలడి

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, మే 23: కొత్తగూడెంలో ఎరువుల కర్మాగారం స్థాపనకుగాను ఒక కొత్తకంపెనీని ఏర్పాటుచేయనున్నట్లు శ్రీ యం. హరిశ్చంద్రప్రసాద్ చెప్పారు.

కొత్తగూడెంలో 25 కోట్లు ఖర్చు అయ్యే ఎరువుల కర్మాగారమును స్థాపించుటకు భారతీ ప్రభుత్వము ఆంధ్రాషుగర్సు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ యం. హరిశ్చంద్రప్రసాద్‌కు లైసెన్సు ఇచ్చి వున్నారు.

పత్రికా ప్రతినిధుల సమావేశములో శ్రీ హరిశ్చంద్ర ప్రసాద ఇంకా ఇట్లా చెప్పారు:

"కోటిరూపాయల వరకు ఈ కొత్త కంపెనీలో ప్రభుత్వము వాటాలు తీసుకుంటారని ఆశిస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వము సంపూర్ణముగా సహకరిస్తున్నారు. ఫ్యాక్టరీ కోసము కొత్తగూడెం సమీపములో నాలుగువేల యకరాల స్థలమును సేకరించి పెట్టటానికి అంగీకరించారు. రు 25 లక్షలు ఖర్చు చేసి కొత్తగూడెం నుంచి భద్రాచలం వెళ్ళే రోడ్డు అభివృద్ధి కార్యక్రమాన్ని మంజూరు చేశారు. కర్మాగారమునకు, ధర్మల్ విద్యుత్ కేంద్రమునకు కావలసిన నీటి సరఫరా నిమిత్తము కిన్నెరసాని ప్రాజక్టు నిర్మాణము గూడా మంజూరైంది.

కర్మాగారం ఏర్పడేస్థలంలో మర్వే లాంటి ప్రాథమిక పనులు ప్రారంభిమయ్యాయి. 1964 మధ్యలో కర్మాగారం వుత్పత్తిని ప్రారంభించ గలదని అనుకుంటున్నాము. శేషశాయి బ్రదర్సు (తిరువాన్కూరు) సహకారంతో ఎంతకాలం నుండో ఎదురుచూస్తున్న ఎరువుల కర్మాగారం నిర్మాణమును శీఘ్రంగా పూర్తిచేయుటకు కృషి చేస్తాము. విదేశీ సహకారం సంపాదించే విషయం కూడా ఆలోచనలో వుంది. శేషశాయి బ్రదర్సు మే నే జింగ్ డైరెక్టరు, ఆంధ్రాషుగర్సు సాంకేతిక డైరెక్టరు శ్రీ వి. వి. రామయ్య ఈ సందర్భంలో అమెరికా బ్రిటన్ జపాన్ వెళ్ళివస్తారు. మే 28 వ వారం జపాన్ వెడుతున్నారు.

సంవత్సరానికి రెండు లక్షల టన్నుల ఉరియాను తయారుచుయుటకు వీలైన కర్మాగారమును స్థాపించ బడుతున్నది. సింగరేణి బొగ్గుతో అమోనియా తయారు చేసే కర్మాగారమును కూడా ఏర్పాటు చేయదలచాం. నిర్మాణం ఆలస్యము కాకుండా ప్రభుత్వమునకు అందిన సెండర్లను వినియోగించుకో దలచాం" అన్నారు.

మాజీ రాజుల ప్రాసాదాలు

ఖరీదుచేసేందుకు నిధి: రాష్ట్రపతి సూచన

న్యూఢిల్లీ, మే 22: ఈ పరిహారం చెల్లిస్తే మాజీ రాజులు వదులుకునే ప్రాసాదాల (రాజ్భవన్ల) స్వాధీనం చేసుకునేందుకు జాతీయనిధిని ఏర్పాటు చేయాలని రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ సూచించారు.

మాజీరాజులు వదులుకునే ఈ పెద్ద పెద్ద భవనాలను ప్రభుత్వ కార్యాలయాలకు, పాఠశాలలకు, ఆస్పత్రులకు ఉపయోగించాలని వుద్దేశము. ప్రస్తుతము చాలా రాజప్రాసాదాలు పడిపోయే స్థితిలో వున్నవి. కొన్నిపడిపోతున్నవి. ఇలాంటి భవనాలు స్వాధీనం చేసుకోడానికి ఇంగ్లండ్‌లో జాతీయ నిధిని ఏర్పాటు చేశారు.

ఈ విషయమై ప్రధాని శ్రీ నెహ్రూ రాష్ట్ర ప్రభుత్వాలకు వ్రాసినట్లు తెలుస్తున్నది. ఇలాంటి రాజగృహాలను కొనేందుకు, పైన పేర్కొన్న విధంగా వీటిని ఉపయోగించేందుకుగల అవకాశాలను పరిశీలించవలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రులను శ్రీ నెహ్రూ కోరారు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, ముఖ్యంగా పంజాబ్ ప్రభుత్వం అలాంటి భవనాలు ఖరీదు చేయడం యీవరకే ప్రారంభించాయి.

కృశ్చేవ్‌తో సెతల్వాడ్ దంపతుల సమావేశం

మాస్కో, మే 23: భారత అటార్నీ జనరల్ శ్రీ సెతిల్వాడ్, ఆయన సతీమణి నేడు సోవియట్ ప్రధానమంత్రి శ్రీ కృశ్చేవ్‌ను కలుసుకున్నారని టాస్ వార్తాసంస్థ వెల్లడించింది.

తమ ఇష్టాగోష్ఠిలో వివిధ దేశాల మధ్య శాంతి సామరస్యాల సాధనలో న్యాయశాస్త్రవేత్తల బాధ్యత గురించి న్యాయశాస్త్రానికి సంబంధించిన సమస్యలు గురించి వారు చర్చించారట. ఈ సమావేశానికి సోవియట్ సుప్రీంకోర్టు అధ్యక్షుడు అలెగ్జాండర్ గొర్కిన్, ప్రాసిక్యూటర్ జనరల్ రోమన్ రుడెంకోలు హాజరైనారు.

కాశ్మీర్ పై దాడి కి 'ఆజాదీల' హంగామా

యుద్ధ విరమణ శ్రేణి గుర్తించేది లేదని అధ్యక్షుడు ఖుర్షీద్ బెదరింపు

కరాచి, మే 22: "అజాద్ కాశ్మీర్ ప్రభుత్వానికి సంబంధించినంతవరకు కాశ్మీర్ లో యుద్ధవిరమణ శ్రేణిఅంటూ లేదు. కాశ్మీర్‌లోని ప్రస్తుతపు యుద్ధ విరమణ శ్రేణిని నేను గుర్తించలేదు"అని అజాద్ కాశ్మీర్ ప్రభుత్వ అధ్యక్షుడు శ్రీ కె. హెచ్. ఖుర్షీద్ నేడిక్కడ పత్రికావిలేఖరుల సమావేశంలో చెప్పారు.

"మా సహోదరులకు (మతస్థులకు) భారతీయ దాస్యం నుండి విముక్తి కలించేందుకు నిర్ణయించబడినట్లయితే, అప్పుడు మా సైన్యాలు స్వేచ్ఛగా కాశ్మీర్‌లోకి వచ్చగలవు." అని శ్రీ ఖుర్షీద్ ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

తాను చెప్పిన నిర్ణయము ఎప్పుడు జరుగవచ్చునని అడుగగా, జూలైలో రాష్ట్రమండలి (కౌన్సిల్)కి ఎన్నికలు జరిగిన తరువాత బహుశః జరుగవచ్చునని చెప్పారు.

శ్రీ ఖుర్షీద్ యింకా యిలా చెప్పారు:

"మా ప్రభుత్వం రాష్ట్ర ప్రజలనుండి అధికారం పొందిన స్వతంత్రమైన ప్రభుత్వం. 1948 ఆగస్టు 18, 1949 జనవరి 5 తేదీలలో సమితిచేసిన తీర్మానాలు, తరువాత భారత-పాకిస్తాన్‌ల మధ్య కుదిరిన యుద్ధవిరమణ ఒప్పందం వల్ల పాకిస్తాన్‌కు, నా ప్రభుత్వానికి మధ్యవున్న సంబంధాలు అనుబంధమైనవి మాత్రమే.

ఈ తీర్మానాల ప్రకారం సైన్యాల ఉపసంహరణ, యుద్ధ రవిమణ, జన వ్యాక్య సేకరణలను విడదీయరాదు. ఇవన్నీ ఒకటిగాజరగాలి గనుక జనవాక్యసేకరణ జరుగకపోతే, ఈ యుద్ధ విరమణ ఒప్పందం, సైన్యాల వుపసంహరణ విధులకు స్వయంగా కట్టుబడి వుండాలని మేము భావించము. భారతప్రభుత్వము ఇంతవరకు జనవాక్య సేకరణను లాంఛనంగా నిరాకరించలేదు. 1947 అక్టోబర్ 4 న ఏర్పడినప్పటి నుండి అజాద్ కాశ్మీర్ ప్రభుత్వం స్వేచ్ఛగా వుంది. జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రమంతటికి స్వేచ్ఛా ప్రభుత్వంగా మేము సదా వ్యవహరిస్తున్నాము.

మా ప్రభుత్వం స్వతంత్ర ప్రతిపత్తిని ప్రకటించుకు నెందుకు యింతవరకు సమితి తీర్మానాలు అడ్డుగా నిలిచాయి. ఇప్పుడు వాటికి విలువ న్యూన్యమయినందున మా ప్రభుత్వం నిజప్రతిపత్తిని వహించకుండా ఏదకూడా అడ్డుగా లేదు. ఇందులో అసామాన్యమైనదేమీ లేదు."

కాశ్మీరు ముస్లిం మహాసభ 'విమోచనోద్యమం'ను తిరిగి కొనసాగించేందుకు, యుద్ధ విరమణ శ్రేణిమీదుగా కాశ్మీరులోకి నిరాయుధులైన 2 లక్షలమంది వలంటీర్లను పంపేందుకు ప్రతిపాదించినదా? అని అడుగగా శ్రీ ఖుర్షీద్ యిలా చెప్పారు:

"ఇది అసమగ్రమైన ప్రకటనవార్త. విమోచనోద్యమాన్ని ప్రారంభించేందుకు 2 లక్షలకు పైగా సాయుధులైన వలంటీర్లు సిద్ధంగా వున్నారు.

ప్రపంచ రాజ్యాల దృష్టికి తెచ్చేందుకు 1958 లో కాశ్మీరులోకి శాంతియుతంగా నడచేందుకు వలంటీర్లు విమోచనోద్యమాన్ని జరిపారు. అది వారి అభిమతాన్ని వెల్లడించేదిమాత్రమే. ఇప్పుడు ప్రారంభించే వుద్యమం అలాంటిది కాదు. లక్ష్యాన్ని సాధించేవరకు పోరాడాల్సిన అవసరము గలది." ముస్లిందు ఏమి చర్యలు తీసుకుంటారు? అని అడుగగా జూలైలో అధ్యక్షుడి పదవికి, రాష్ట్ర మండలికి ఎన్నికలు జరిగిన తరువాత ఏర్పడే కొత్త ప్రభుత్వానికి ఈ విషయమై నిర్ణయించే అర్హతవుంటుంది. అధ్యక్షుడుగా ఎన్నరు వుండినప్పటికి, చర్య తీసుకోవాలనే రాష్ట్రప్రజల అభిమతాన్ని నిరాకరించలేరు." అన్నారు.

మైసూరు గరిష్ఠ కమతం

27 ఎకరాలనుంచి ఇంకా తగ్గించాలని రాష్ట్రప్రభుత్వానికి కేంద్రం సలహా

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

బెంగుళూరు, మే 22: కుటుంబభూకమతాల గరిష్ఠప్రమాణాన్ని 27 "ప్రామాణిక" ఎకరాల నుండి తగ్గించవలసిందిగా కేంద్ర ప్రభుత్వం మైసూరు ప్రభుత్వానికి సలహా యిచ్చినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. మైసూరు శాసనసభ జాయింట్ సెలెక్టుకమిటీ యిటీవల అందజేసిన నివేదికలో భూకమతాల గరిష్ఠ ప్రమాణము 27 ప్రామాణిక ఎకరాలుండాలని ప్రతిపాదించింది. ఈ ప్రమాణము ఎక్కువని కేంద్రం భావించినట్లు తెలుస్తున్నది. అఖిలభారత విధానం ననుసరించి పై తగ్గింపు సవరణను కేంద్రం సూచించింది.

రెండు పైర్లు పండే ఎకరా భూమిని 'ప్రామాణిక ఎకరము' అని నిర్వచించి వున్నారు.

భూసంస్కరణలను ముందుగా నే ఊహించి, 1957 తరువాత రుగుద్దేశముతో భూముల పరాధీనం చేసిన మార్పులుకూడా చెల్లవనికూడా తెలిసింది.

రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి శ్రీ కె. మంజప్ప, రాష్ట్రప్రభుత్వ యితర అధికార్లు - రాష్ట్రశాసనసభ జాయింట్ సెలెక్టు కమిటీ భూసంస్కరణల బిల్లుపై అందజేసిన నివేదికపై ప్రణాళిక సంఘం తాలూకు భూసంస్కరణల సంఘంతో చర్చించి నేడిక్కడకు తిరిగివచ్చారు. జూలై 29 న రాష్ట్రశాసనసభ, పరిషత్‌లు సమావేశమవుతవి. అప్పుడు భూసంస్కరణలపై చర్చించేందుకు అధిక ప్రాధాన్య మివ్వబడుతుంది.

బర్మాకు రష్యా ఋణం

రంగూన్, మే 22: సోవియట్ ప్రభుత్వం గృహనిర్మాణ పరికరాలు తదితర సామగ్రి రూపంలో 1 లక్ష పౌన్లు బర్మాకు అప్పు ఇచ్చింది.

సోవియట్ సాంకేతిక సహాయంతో ప్రారంభించిన ఆస్పత్రి, ఒకహోటల్, ఒక సాంకేతిక కళాశాల, ఈ సామగ్రితో పూర్తి కావలసింది.

నల్గొండ పురపాలకసంఘం

శ్రీ టి. వి. నారాయణ నల్గొండ పురపాలక సంఘం అధ్యక్షులుగా ఎన్నికైనారు. ఉపాధ్యక్షులుగా శ్రీ మహమ్మద్ జాన్‌ను ఎన్నుకున్నారు. ఉభయులూ కాంగ్రెసువాదులే.

అలబామాకు సేనలు

అటార్నీ జనరల్ సూచన

వాషింగ్టన్, మే 22: జాతి విచక్షణా విధాన ఫలితంగా కల్లోలితమైన అలబామాలోని మాంగోమరీకి మరి 200 మంది అమెరికన్ మార్షల్స్‌ను పంపటానికి ఉత్తరువులిచ్చినట్లు అమెరికా అటార్నీ జనరల్ రాబర్ట్ కెనెడీ నేడు వెల్లడించారు. 'అక్కడి పరిస్థితి మాకు సంతృప్తికరంగా లేదన్న విషయం సుస్పష్టమే' అని ఆయనఅన్నారు. 'లేకపోతే మరికొందరిని పంపటం జరుగదు' అనికూడ ఆయన అన్నారు.

అవసరమైతే మాంగోమరీలో శాంతి భద్రతలు పునఃస్థాపించటానికి సైనికులను పంపటానికికూడ తమ సోదరుడు అమెరికా అధ్యక్షుడూ అయిన శ్రీజాన్ కెనెడీ సమాయించరని ఆయన సూచించారు. ఈ సందర్భంలో 1957 వ సంవత్సరంలో అర్కన్సాస్‌లోని లిటిల్ రాక్ పట్టణంలో అల్లరిచేసిన విధానాన్ని గుర్తుపెట్టారు.

మాంగోమరికి సైనిక దళాలను పంపమనే ఆదేశం అధ్యక్షుడు భవనంనుండి రాలేదని పెన్‌టగాన్‌లోని ఒక సైనిక ప్రతినిధి వెల్లడించారు.

అలబామాలో పరిస్థితి అగుపులోకి వచ్చిందని చేతలద్వారా హామీ లభించేవరకూ అమెరికన్ సైన్యాధికారులు అక్కడే ఉండగలరని శ్రీ రాబర్ట్ కెనెడీ పత్రికా విలేఖరులతో అన్నారు.

ఆదివారంనాటిరాత్రి మాంగోమరీలో అమెరికన్ సైన్యాధికారులే లేకుంటే ఎంతో రక్తపాతం జరిగివుండేదనటంలో అనుమానంలేదని ఆయన అన్నారు.

పైప్ బాంబ్.

మాంగోమరీ, మే 22: రెండు పాఠశాలలలో చదువుకుంటున్న 2000 మంది పిల్లలు తమ పాఠశాలలో పైపుబాంబులు ఉన్నాయని ఎవరో అజ్ఞాతవ్యక్తి ఫోను చేయగానే బయటికి వచ్చేశారు.

అయితే ఆ తరువాతి పాఠశాలలను శోధించిన పోలీసులకు ఏమీ కనిపించలేదు.

ఉక్కు శిరస్త్రాణాలు ధరించిన జాతీయ రక్షక భటులు కొన్ని వీధులలో గస్తీ తిరుగుతున్నా నేడు మాంగోమరీ పరిస్థితి పైకి ప్రశాంతంగా కనిపిస్తున్నది.

అలబామాలో వర్ణవివక్షత పేరుతో జరుగుతున్న హింసాకాండ అమెరికన్ జాతికే తలవంపులని డెమొక్రాటిక్ నాయకుడు సెనెటర్ మైక్ మాన్స్‌ఫీల్డ్ నేడు వాషింగ్టన్‌లో సెనెట్ సమావేశంలో అన్నారు.

కర్నూలా మైదానంలో 'గాంధీపార్కు'

ముఖ్యమంత్రివద్దకు రాయబారవర్గం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 22: హైదరాబాద్ మేయరు శ్రీ వేద ప్రకాశ్ రుసాబ్, నికిందరాబాదు జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అన్నం విశ్వనాథరావు నేడు ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్యను కలుసుకొని 'గాంధీపార్కు' నిర్మాణానికిగాను కర్నూలా మైదానాన్ని మునిసిపల్ కార్పొరేషన్ స్వాధీనం చేయవలసినదిగా అభ్యర్థించారు.

కొందరికుల ఆధీనంలోవున్న ఈ మైదానంలో పార్కు నిర్మాణానికి మార్గాన్ని సుగమం చేసేందుకు వెంటనే చర్య తీసుకొన బడుతుందని శ్రీయుతులు వేద ప్రకాశ్ రుసాబ్, విశ్వనాథరావు తెలియజేశారు.

ఈ విషయంలో అవసరమయిన ఏర్పాట్లు చేస్తామని ముఖ్యమంత్రి వారికి హామీయిచ్చారు.

హైదరాబాద్, మే 23: విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు మే 23 నుండి 25 వరకు బెంగుళూరు పర్యటన కార్యక్రమమును రద్దుచేసుకున్నారు.

లేఖలు

పాఠ్య పుస్తకముల పంపిణీ

ఆర్యా! ప్రభుత్వము పాఠ్య పుస్తకములను ఈ వల్సరము అగ్రా జిల్లాసమితి కార్యాలయముల ద్వారా పిల్లలకు అందచేయవలయునని సంకల్పించినది. ఇది కేవలము వ్యాపారమును ప్రభుత్వము గుప్పిటిలో పెట్టుకొనుటయే గదుకను.

విద్యార్థులకు కేవలము ప్రభుత్వ ప్రచురణలే కాక యితర పుస్తకములు కూడ కావలసి యుండును. ప్రభుత్వ ప్రచురణలకు బకరివద్దకు, మిగత పుస్తకములకు యితర వ్యాపారస్థులవద్దకు పోయి కష్టపడవలసి వచ్చును. ప్రభుత్వ పంపిణీని యిదివరకే బాలురు, ఉపాధ్యాయులు గుర్తించి బాధపడినది అందరికి తెలిసిన విషయమే. కాలేజీ పాఠ్యపుస్తకములు, సాంకేతిక విద్యావిషయ పుస్తకములు, ఉన్నత పాఠశాలల పాఠ్యపుస్తకములు వాటికి సంబంధించిన యితర పరికరములను సెప్టెంబరు కాలములో తెప్పించి విద్యార్థులకు అందించుచున్న పుస్తక విక్రేతలు కేవలము చిన్న తరగతులకు చెందిన బాలుర పాఠ్య పుస్తకములను సరిగా పంపిణీ చేయలేనియా? - లేక సకాలములో సప్లయి చేయలేరనియా - ప్రభుత్వము సమితి కార్యాలయముల ద్వారా పంపకమునకు సంకల్పించినది.

పోయిన ఏడు మా ఊరియందు 6-7-60 తేదీన పైకము పంపినను 15-12-61 తేదీ వరకు రెండవ తరగతి సోషియల్, సైకిలు పుస్తకములను ప్రభుత్వము సప్లయి చేయలేకపోయినది ప్రభుత్వము ఏజంటు పైకము పంపిన వెంటనే సప్లయిచేయు పక్షములో పాఠ్యపుస్తకములను ఏజంట్లు సప్లయి చేసినట్లు సమితి కార్యాలయములు సప్లయి చేయజాలవని ఈ జరుగు సంవత్సరము నిరూపించగలదు.

సమితి కార్యాలయములు పోయిన వత్సరము ఉపాధ్యాయులు ఎన్ని పర్యాయములు ఏజంట్లవద్దకు పోయినా పుస్తకములు దొరకడములేదని నందున సమితి కార్యాలయముల ద్వారా పంపకమునకు ప్రభుత్వమును కోరియుండవచ్చు- కాని సకాలములో పుస్తకములు అందించగలవారు ఒక్క పుస్తక విక్రేతలే యని ప్రభుత్వము గుర్తించి పూర్వపద్ధతి అవలంభించుట పుస్తక విక్రేతలకు-బాలురకు, ఉపాధ్యాయులకు అందరికి అనుకూలముగా యుండును.

జి. సి. కృష్ణమాచార్యులు,
(ప్రొద్దుటూరు)

* * *

శింగరాయకొండ బస్సుసాపు

ఆర్యా, ఇటీవల విజయవాడ-తిరుపతి ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణాశాఖ వారును, తిరుపతి దేవస్థానము బస్సుసర్వీసు వారును నడుపుచున్నారు. అది పంతొంబదిన్నర విషయము. నెల్లూరు జిల్లాలోని శింగరాయకొండ కందుకూరు, కనిగిరి, పొదిలి, దర్శి తాలూకాలకు సింహద్వారము వంటిది. ఈ తాలూకాల ప్రజలు తిరుపతి వేంకటేశ్వరునిదర్శించువారు వేసవి వేలకలరు. కావున విజయవాడ-తిరుపతి ఎక్స్‌ప్రెస్ బస్సులకు శింగరాయకొండలో బస్సుస్టాపు యేర్పాటు చేయవలసినదిగా ప్రార్థించుచున్నాను.

—చిమ్మిరి నరసింహారావు
(కలికివాయి బిట్రగుంట)

* * *

రాజమండ్రి కొవ్వూరు ప్రయాణం

ఆర్యా, రాజమండ్రినుండి కొవ్వూరు వెళ్ళడం మన పూర్వీకుల కాకియాత్రను జ్ఞాపకం తెస్తున్నది. ఎంతో కాలయాపన జరుగుచున్నది. రాజమండ్రి కొవ్వూరులు గోదావరినదికి ఇవతల అవతల ఒడ్డులనున్నాయి మూడుమైళ్ళపైగా రైలులో గోదావరి రైలువంతెన పైని ప్రయాణం చేయాలి కొవ్వూరు చేరుటకు.

14 వ తారీకున కొవ్వూరు వెళ్లుదామని గోదావరి స్టేషనుకు 7 గంటలకు వచ్చా! అప్పటికి రావలసినబండి 4.0 నిముషము లేటు. కాన 9 గంటల బండికి కచిగూర్చొన్నా. 9 గంటల బండి 10 గంటలకు రాగా ఆబండిలో కొవ్వూరు చేరుకొన్నా మొత్తంమీద 8 గంటల విలువైన కాలం వృథాఅయింది 8 మైళ్లు ప్రయాణం కొరకు ఆబండిలో ప్రయాణం చేస్తున్నవి నిముషములలో పడిన ఇబ్బందులు చెప్పడం బ్రహ్మతరం కాదు రైలు పెట్టెలన్ని జనంతో కిట కిట లాడినవి ఉక్కపోత, మొటబాధ ఇంతి అంతికాగు రాజమండ్రి కొవ్వూరుల మధ్య ప్రయాణ సుకరం, సులభము చేయవలసిన అవసరం ప్రజా ప్రభుత్వం ఎంగుకు గుర్తించి చర్య తీసుకోవడం లేదు?

ఓడ సర్వీసు రాజమండ్రి కొవ్వూరుల మధ్య ఉన్నా ఎక్కువమంది రైలుమీద పోవుటకు ప్రయత్నిస్తారు ప్రతీరైలు బండి కార్మికులతోను, పాలకావళ్ళతోను, కాయగూరల గంపలతోను నిండిపోతున్నాయి తప్పని పరిస్థితి కాని ఎవ్వరు ఓడప్రయాణం చేయరు. చదువుకొన్న వాళ్ళను ఉద్యోగస్తులను ఓడసర్వీసు ఆకర్షించలేదు ఓడమీద వెళ్లుటకు భయపడుతారు. ఓడమునుకు ప్రమాదం వస్తుందని ఇతరులను నిరుత్సాహ పరుస్తారు కూడ పరిస్థితి ఓడ సర్వీసు ప్రభుత్వం ప్రవేశపెట్టి అన్ని రకముల వారిని ఓడప్రయాణం చేసేటట్లు ప్రభుత్వం ప్రోత్సహించిన అవసరమైన కొలయాపన తగ్గడమేకాకుండ రైళ్ళపైన ఆధార పడవలసిన అగత్యం ప్రజలకు ఉండదు. సుఖపడతారని నా ఆశయము.

(విజయనగరం)—ఆచంటరావు

* * *

కాకినాడలో ఇండ్లపన్నులు

ఆర్యా!

ఈ మధ్యను పన్నులు రివిజను క్రింద కాకినాడలోని, ఇండ్ల ఆస్తులపై అత్యధిక పన్నులను, మునిసిపల్ వాల్యుయేషను ఆఫీసర్లు విధించారు ఇది ప్రజలందరిని తీవ్రమైన ఆర్థికబాధకు గురిచేస్తుంది. ఈ పన్నుల విధింపుకు ఒక నియమితిమసు రూలు, నిబంధనకూడా లేకుండాపోయింది ప్రతి సంవత్సరము మునిసిపల్ ఎగ్జిక్యూటివ్ అధికారి తనకు లోచినచోట్ల యిష్టంవచ్చినట్లు పన్నులు పెంచడమే కాకుండా మునిసిపాలిటీలో ప్రతి అయిదు సంవత్సరాలకు యిండ్ల ఆస్తులన్నింటిపై పన్

పోచంపాడు, శ్రీశైలంకోసం శాయశక్తులా కృషి చేస్తాం

ముఖ్యమంత్రిహోదా: నెహ్రూతో మాట్లాడుతున్నట్లు వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మే 23: ఈ నెలాఖరున జరుగనున్న జాతీయాభివృద్ధిమండలి సమావేశానికి ఢిల్లీ వెళ్లినప్పుడు పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టుల మంజూరు సమస్యపై తాము ప్రధానమంత్రి శ్రీ నెహ్రూతో చర్చించగలనని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడిక్కడ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఈ రెండు ప్రాజక్టులపైన విశేషముగా ఆధారపడి వున్నదనీ, వీటి సాధనకు రాష్ట్ర ప్రభుత్వము శక్తివంచన లేకుండా కృషిచేస్తుందనీ ముఖ్య మంత్రి పునరుద్ఘాటించారు.

జాతీయాభివృద్ధిమండలి శ్రీ నెహ్రూ అధ్యక్షతన ఈ నెల 30, 31 తేదీలలో సమావేశము కానున్నది. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇందులో సభ్యులు. ఈ సమావేశములో తృతీయ పంచవర్ష ప్రణాళికకు తుదిరూపము ఇవ్వబడుతుంది.

ఢిల్లీలో వున్నప్పుడు కేంద్రనీతిపాగుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీంతోను, ఉపమంత్రి శ్రీ హాథీతోను కూడా పోచంపాడు, శ్రీశైలం ప్రాజక్టుల విషయం చర్చించ నున్నట్లుకూడా ముఖ్యమంత్రి తెలిపారు.

వీటితో ప్రాజక్టువిషయమై ఒరిస్సా లేవదీసిన అభ్యంతరాల విషయంకూడా కేంద్ర మంత్రులతో ముఖ్యమంత్రి చర్చిస్తారని అనుకుంటున్నారు.

ఈ నెల 31వ తేదీన రాష్ట్ర పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుకూడా ప్రణాళికాసంఘం వారితో ఈ సమస్యలనుగూర్చి చర్చించటానికి ఢిల్లీ వెడుతున్నారు. ఢిల్లీలో పేరిరువురి చర్చల ఫలితముగా రాష్ట్రానికి అత్యంత అవసరమైన పై రెండు ప్రాజక్టుల నిర్మాణానికగల అవరోధాలు తొలగిపోతాయనీ సీలేరు విషయమై ఏర్పడిన పేచీలు కూడా త్వరలోనే శమిస్తాయనీ ఇచట అధికారవర్గాలలో ఆశించబడుచున్నది.

భువనగిరి తాలూకాలో గాలివాన

కొండాలక్ష్మణ్ నగర్ ఖాళీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 22: నల్గొండ జిల్లా, భువనగిరితాలూకాలోని భూదానముగ్రామం పోచంపల్లి దగ్గర లక్ష్మణ్ నగర్ వాడ శనివారంనాడు పెనుగాలికి గురియైంది. ఈవాడకు లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ పేరు పెట్టారు.

ఈవాడలో కట్టిన వంద ఇళ్లల్లో 40 ఇళ్ళు పైకప్పులు కొట్టుకొనిపోయాయని మిగిలినవికూడా బాగాదెబ్బతిన్నాయని శ్రీ వి. రామచంద్రారెడ్డి, శ్రీ టి. విశ్వేశ్వరం తెలియజేశారు. ఈ వాడలో వుండేవారంతా ఇళ్లు ఖాళీచేశారు.

భారతప్రభుత్వమువారిపథకముక్రింద చేనేతవారి నిమిత్తము కిరాయికొనుగోలు పద్ధతిన నిర్మించిన ఈవాడలో ఒక్క ఇల్లుకూడా భద్రముగాలేదు.

గాలివానకు నలుగురు గాయపడ్డారు.

గ్రామానికి వచ్చిమాసి వెంటనే సహాయ కార్యక్రమం అమలుజరుపవలసి వుండగా సహకార సంస్థల రిజిస్ట్రారుకు విజ్ఞప్తిచేశారు.

కృష్ణాజిల్లా పరిషత్తు ఉపాధ్యక్ష పదవి

కాంగ్రెసు అభ్యర్థి మైలవరం రాజా శ్రీ నరసింహారావు

బుధవారం, మే 22: కృష్ణాజిల్లా పరిషత్తు కాంగ్రెసుపార్టీ సమావేశం నిన్న మధ్యాహ్నం కాంగ్రెసు భవనంలో పరిషత్తు అధ్యక్షులు చల్లపల్లి రాజా శ్రీ యార్లగడ్డ శివరామప్రసాద్ అధ్యక్షతన జరిగింది. జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు ఘట్టమనేని కుమారరాజా శ్రీ యం. ఆర్. అప్పారావుకూడా ఈ సమావేశానికి హాజరైనారు.

జిల్లాపరిషత్తు పరిషత్తు ఉపాధ్యక్ష పదవికి మైలవరం పంచాయతీ సమితి అధ్యక్షులు మైలవరం రాజా శ్రీ యస్. వి. ఆర్. జి. నరసింహారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గంలోకి శ్రీయుతులు గొట్టిపాటి బ్రహ్మయ్యరాధిపల్లి అచ్యుతరామయ్య సత్తా రాజారావు, మంగళగిరి కృష్ణమూర్తిగార్లను ఎన్నుకున్నారు. స్థాయి సంఘంలో ఏర్పడ్డకాళీ స్థానాలలో శ్రీయుతులు వి. ఆర్. జి. కె. ప్రసాద్ వక్కపట్ల బాబూరావుగార్లను నియమించారు. లోగడ కాంగ్రెసుపార్టీలోని ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయిన సభ్యులను పార్టీ సమావేశాల్లో అసోసియేటెడ్ సభ్యులుగా తీసుకునేందుకు నిర్ణయించారు. శ్రీ కొకాని వెంకటరత్నంలాంటి ప్రముఖులుకొందరు ఈసమావేశానికి రాలేదు.

మంత్రుల కార్యక్రమం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 23: ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి మే 26 న మద్రాసు వెళ్లి అక్కడినుండి కలకత్తా, దుర్గాపూర్ ఢిల్లీ వెడతారు. జూన్ 2 వ తేదీన తిరిగి వస్తారు.

ధర్మాదాయాలమంత్రి శ్రీ కట్టూరి చంద్రమౌళి మే 28 న భద్రాచలం వెళ్లి జూన్ 2 వ తేదీకి తిరిగి వస్తారు.

గుండెపోటు జబ్బుతో కుటుంబం నాశనం

టోకియో, మే 21: నిన్న పచ్చిమజపాన్‌లోని హ్యోగోలో గుండెజబ్బుతో బాధపడుతున్న ఒక కుటుంబము ప్రమాదపరంపరకు లోనై తముగా తుడిచిపెట్టుకొని పోయింది.

ఈ కుటుంబంలోని టొమోకో హాటా అనే 12 ఏళ్ళ ఆడపడుచు మూడుబరసల మెట్లు ఎక్కిన తరువాత పాఠశాలతరగతిలోనే గుండె పోటువచ్చి చనిపోయింది.

ఈ వార్తరావి ఆ అమ్మాయి తల్లి, పాడరుదు పాఠశాలకు పరుగెత్తుకొని వెళ్ళారు. అక్కడ పాడరుదు (20) కూలిపోయి మరణించాడు.

ఈ వార్త విన్నతరువాత కుటుంబ యజమాని ఈ పిల్లల తండ్రి శ్రీ టకషిహాటా స్పృహతప్పి కూలిపోయాడు. ఈ హ్యోగో పారిశ్రామిక వేత్త ప్రమాదస్థితిలో ఉన్నట్లు తెలుస్తున్నది.

ఆంధ్రేతర ఉద్యోగులకు తెలుగు భాషాబోధన

ప్రస్తుతం తెలంగాణ తాలూకా కేంద్రాల్లో 81 చోట్ల తరగతులు ఏర్పాటు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మే 23: తెలుగురాని ప్రభుత్వ ఉద్యోగులకు తెలుగు నేర్పేందుకుగాను ఉచిత తరగతులను నిర్వహించాలని ప్రభుత్వంవారు ఆదేశించారు. ప్రథమంలో ఈ తరగతులను వెంటనే తెలంగాణాప్రాంత తాలూకా కేంద్రాలతో ప్రారంభిస్తారు.

హైదరాబాద్, నికింద్రాబాద్ వగైరాలలోని ప్రభుత్వఉద్యోగులకు తెలుగు నేర్పే విషయమై ఉత్తర్వులనుదరిమిలా విడిగా ప్రచురిస్తారు.

ప్రభుత్వపు తీర్పు వనుసరించి తెలుగురాని ప్రభుత్వ ఉద్యోగులందరు 1930 నవంబరు 15 నుండి తెలుగుపరీక్షప్యాసు అవ్వాల్సివుంటుంది. తెలుగులో ఉత్తర ప్రత్యుత్తరాలు జరగాలనే ప్రభుత్వ విధానము ననుసరించి తెలంగాణాలోని వారు తెలుగు నేర్చుకోకపోవటంఅవసరంగా భావించబడింది.

ఈ సందర్భములో జారీఅయిన ప్రభుత్వప్రకటనలో ఇంకా ఇలావుంది: "తెలంగాణాజిల్లాలలోని తాలూకా కేంద్రాలన్నింటిలో 81 కేంద్రాలను నిర్వహిస్తారు. తెలుగురాని వారు పదిమందికి తక్కువవున్నచోట తరగతిప్రారంభించబడదు. జిల్లావిద్యాధికారి, తహశీల్దారుతలిసి నిర్ణయించిన అనువైన స్థలంలోలేదా స్థానిక పాఠశాలలో తరగతులు జరుగుతాయి. వారానికి 3 గంటల చొప్పున 1961 మే 15వ తేదీ నిరామముతో ప్రారంభమై ఒక సంవత్సరంపాటు తరగతులు జరుగుతాయి. ప్రతితరగతిలో 40 మంది అభ్యర్థులు వుంటారు. రోజు విడిచి రోజు రెండు మూడు జటకు శిక్షణఇస్తూ వుంటారు.

తహశీల్దారుతో సంప్రదించి జిల్లా విద్యాధికారి ప్రతితరగతికి విద్యార్థులను విధిజిస్తారు. శిక్షణ పూర్తిఅయిన తరువాత జిల్లా విద్యాధికారి పరీక్షపెట్టి వుత్తీర్ణులైన వారికి ధృవపత్రాలుఇస్తారు. మొదటి ప్రయత్నంలోనే సూటికి 60 మార్కులతో ప్రథమశ్రేణిలో వుత్తీర్ణులైన వారికి రు 100 లు ఆ తరువాత వరసక్రమాన ముగురికి రు 50 ల చొప్పున బహుమతి ఇస్తారు. ప్రతిభాక్రమంలో ఇచ్చే ఇల్లాంటి బహుమతులు జిల్లాకు నాలుగు కేటాయిస్తారు.

ఉయ్యూరులో కొత్త పాలిటెక్నిక్

కొంత ఖర్చు భరించడానికి జిల్లాపరిషత్ ముందంజ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మే 23: ఉయ్యూరులో కొత్త పాలిటెక్నిక్ స్థాపనవిషయంలో కొంతి ఖర్చును భరించడానికి పరిషత్ సంసిద్ధమేనని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానికప్రజలు విరాళాలు ఇస్తే పూనుకుంటామని పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. వై. శివరామప్రసాద్ తెలియజేశారు. అయితే అందుకు పథకం రూపొందించి ఒక సంఘమును ఏర్పాటు చేసి కృషి చేయవలసి వున్నదనీ, ప్రజల సహాయ సానుభూతి అవసరమని అన్నారు.

పాలిటెక్నిక్ స్థాపనలో తను పూర్తిగా సహకరించినట్లు శాసనసభ్యుడు కొకాని వెంకటరత్నం అన్నారు.

ఉయ్యూరులో అందోళన సందర్భమున భారతజాతీయ కార్మిక కాంగ్రెసు సంయుక్త కార్యదర్శి శ్రీ కొప్పరపు సుబ్బారావు, ప్రముఖ కాంగ్రెసు వాది శ్రీ రామలింగం మొదలైన 13 మందిని అరెస్టు చేసి జామీనుమీద విడుదల చేశారు.

ఈ సందర్భములో 9 రోజులుగా శ్రీరామకుమారవర్మ నిరశనదీక్ష వహించారు.

ఉయ్యూరులో పరిస్థితి చేయిమించి పోతున్నందున తోక్యము చేసుకోమని కోరుతూ శాసనసభ్యులు శ్రీ యార్లగడ్డ శివరామప్రసాద్, కొకాని వెంకటరత్నం, అప్పారావు, పేటబాపయ్య, యం. రాజేశ్వరరావు, గుంటూరు బాపనయ్య, గుత్తా రాజారావు, పార్థ మెంటు సభ్యుడు శ్రీ మండలి వెంకటకృష్ణారావు కలపాల సూర్యప్రకాశం ప్రభృతులు రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలకు తంతులు పంపారు.

ఉయ్యూరులోనే పాలిటెక్నిక్ ను ఉంచవలసిన అవసరమును రాష్ట్రప్రభుత్వమునకువచ్చజెప్పేందుకుగాను క్రియాతులు కొకాని, చల్లపల్లిరాజా, కృష్ణారావు ప్రభృతులు ఈరాత్రి బయలుదేరి హైదరాబాద్ వెడుతున్నారు.

నూనెనరుకుల దిగుమతికి రూపాయిలలో చెల్లింపులు

విదేశీకంపెనీలు ఒప్పుకోకపోతే రేషనింగ్ తప్పదని ప్రభుత్వం హెచ్చరిక

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

న్యూఢిల్లీ, మే 22: బర్మాషెల్, స్టాన్‌వాక్, కాల్టెక్స్ నూనె కంపెనీలతో భారత ప్రభుత్వం నేడు జరిపిన చర్చలలో విదేశీమారక ద్రవ్య పరిస్థితి తీవ్రంగా వున్నందున కొరతగాఉన్న నూనెనరుకులు దిగుమతిచేసే సందర్భంగా కొంతమొత్తాన్ని (విదేశీ ద్రవ్యానికి బదులు) రూపాయిలలో అంగీకరించవలసిందనీ కోరినట్లు తెలుస్తున్నది. ఇందుకుగాను ప్రస్తుతం ఏటా 12 కోట్ల డాలర్లకు పైగా ఖర్చుఅవుతున్నది.

ఈ సంవత్సరం పెట్రోలియం వస్తువుల దిగుమతుల విభాగాన్ని నిర్ణయించేటప్పుడు భారత ప్రభుత్వం తమ నూనె శుద్ధి కర్మాగారం ఉత్పత్తిని, రష్యానుండి తగిపంతి దిగుమతులను గణనలోకి తీసుకున్నది. అయితే నూనె శుద్ధి కర్మాగారం పని చాలకోలం అలస్యమైందనీ, భారతీయ నూనెకంపెనీ మామూలుగా పంపిణీ చేయదగినదానికంటె ఎక్కువగా పంపిణీచేయగలిగిందనీ తెలుస్తున్నది.

విదేశీ మారకద్రవ్యం విషయంలో తగు సహాయం చేయటానికి అంగీకరించకపోతే ఫిట్రోలుపై రేషనింగు విధించగలదని భారతప్రభుత్వం బెదిరించినట్లు తెలుస్తున్నది.

తృతీయ ప్రణాళికా కాలంలో ప్రభుత్వం పెట్రోలియం వస్తువుల దిగుమతికి బందకోట్లు రూపాయలు కేటాయించింది. పెట్రోలు వాడకం నానాటికీ పెరిగిపోతున్నందున నూనెశుద్ధి కర్మాగారాల శక్తిని వెంటనే పెంచకపోతే ఈ కేటాయించిన మొత్తం సరిపోదు.

రేషనింగు పెడతామన్న ప్రభుత్వ హెచ్చరికపై నూనె కంపెనీల అభిప్రాయాలు ఇంకా తెలియరాలేదు. అయితే భారత రూపాయలను వినియోగించుకునే శక్తి లేకపోవటంవల్ల వారు రూపాయల చెల్లింపును అంగీకరించకపోవచ్చు. రేషనింగు బెదిరింపును రానున్న సాధారణ ఎన్నికల దృష్ట్యా కేవలం బెదిరింపుగానే వారు పరిగణిస్తున్నారు.

ప్రభుత్వం కిరసనాయిలు దిగుమతి తగ్గించటంవల్ల దేశంలో, ముఖ్యంగా కలకత్తాబొంబాయిలలో, అందోళనకు దారి తీసింది. ప్రభుత్వం మళ్ళీ తగ్గించిన దిగుమతులను పెంచవలసివచ్చింది.

బర్మా నూనెకంపెనీ అధికారి లండన్ ప్రయాణం

బర్మా నూనెకంపెనీ జనరల్ మేనేజరు నేడు లండన్ బయలుదేరి వెళ్ళారు. ఈ నెలాఖరుకు సంతకాలు కావలసిన ఒడంబడిక పత్రాలను కూడ తమ వెంట తీసుకొని వెళ్ళినారు.

సహకార సేద్య సంఘాల

నమూనా ప్రాజెక్టుల్లో నేగాక ఇతరత్రా ఏర్పాటుకు యోచన

న్యూఢిల్లీ, మే 23: నమూనా (పైలట్) ప్రాజక్టుల లోగాక మరొక చోట సహకార వ్యవసాయసంఘాలను ఏర్పాటుచేయడం, ప్రభుత్వ బంజరు భూములను, అదనపు భూములను సమష్టి వ్యవసాయసంఘాలకు ఇచ్చివేయడం మొదలగువిషయాలను మే 29వ సమావేశమయ్యే జాతీయ సహకార వ్యవసాయ సలహా మండలి చర్చిస్తుందని తెలుస్తోంది.

ఈ మండలికి కేంద్ర సమాజాభివృద్ధి సహకారశాఖలమంత్రి, శ్రీ ఎస్. కె. డే అధ్యక్షులు, కొందరు రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు దీనిలోని సభ్యులు.

మొత్తం 820 నమూనా ప్రాజక్టులలో ఒక్కొక్కదానికి పది సహకార వ్యవసాయ సంఘాలుంటాయి. నమూనా ప్రాజక్టులు ప్రతి జిల్లాకు పదివుంటాయి. ఇవిగాక మూడవ ప్రణాళికా కాలంలో ఈ ప్రాజక్టులలోనేగాక విడిగా సంఘాలను అభివృద్ధి చేయవలసినదిగా రాష్ట్రాలను కోరారు. సహకార వ్యవసాయ పరిశీలక సంఘంవారు 20,000 సంఘాలను ఏర్పాటు చేయాలని అంచనా వేసినప్పటికీ, మూడవ ప్రణాళికా కాలంలో అటువంటి అంచనాలు వేసి అవసరం లేదని భారత ప్రభుత్వం నిర్ణయించింది. వాస్తవికమైన ప్రణాళికలు తయారుచేసి, మామూలు అంచనాలు వేయవలసినదని రాష్ట్రాలను కోరారు. రాష్ట్రాలనుంచి వచ్చిన మొదటి రిపోర్టులనుబట్టి సుమారు 4,000 సంఘాలు ఏర్పాటు చేయాలని సంకల్పించినట్లు తెలుస్తోంది.

రాష్ట్రాలు ప్రతిపాదించిన అంచనా సంఖ్య చాలా తక్కువగా వుందని మూడవ ప్రణాళికాకాలంలో కనీసం 10 వేల సహకార వ్యవసాయ సంఘాలనయినా ఏర్పాటు చేయాలని ప్రణాళికా సంఘం సూచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంలో బుణాలు, గ్రాంటులు రూపంగా రూ 10 కోట్లు రాష్ట్రాలకు సహాయంగా యివ్వాలనే ప్రతిపాదనను ప్రణాళికలో చేర్చారు.

ఈ సంవత్సరారంభంనుంచి 320 నమూనా ప్రాజక్టులను అమలు చేస్తున్నారు.

బంజరు, అదనపు భూముల విషయంలో తగినంత భూమి లభ్యమయ్యే చోట, దానిని సహకార వ్యవసాయ సంఘాల కివ్వాలని నిపార్సు చేశారు.

ఒరిస్సాలో ఇద్దరు రాణుల పోటీ

పెద్దభార్యకురాజామద్దతు

రాయగడ, మే 23: ఒరిస్సా ఎన్నికల్లో ఒక నియోజకవర్గంలో కాశీపూర్ జమీందారుగారి ఇద్దరు భార్యలు, పెద్ద భార్య గణతంత్ర పరిషత్ తరపున చిన్న భార్య కాంగ్రెసు తరపున నిలబడి పోటీ చేస్తున్నారు.

పెద్దభార్య శ్రీమతి సుబకుమారదేవి చేపాల్ రాజవంశీకురాలు. చిన్నభార్య శ్రీ వీణాపాణీ బ్రమరాజ కుటుంబానికి చెందింది. ఈ ఇద్దరు ఇట్లా పోటీ చేయటంతో కాశీపూర్ జమీందారు శ్రీ రుద్రప్రతాప్‌సింగ్ దేవ్ కాంగ్రెసును వదలిపెట్టి గణతంత్ర పరిషత్‌లోచేరి పెద్దభార్యకు మద్దతు ఇస్తున్నారు.

అంతేగాక ఈ పోటీవల్ల కాశీపూర్ కలహండి రాజకుటుంబాలమధ్య అనాదిగావున్న తగాదాకూడా పరిష్కారమైంది.

ఇప్పుడు ఈ ఇద్దరు రాణులు పోటీ చేస్తున్న నియోజకవర్గముకల మంది జిల్లాలో వున్నది. ప్రస్తుతము జమీందారు తన పెద్దభార్యతో ఈ నియోజకవర్గములో పర్యటిస్తున్నారు. క్రిందటి ఎన్నికలలో ఇది ద్విసభ్య నియోజకవర్గముగా వుండేది. అప్పుడు జమీందారు శ్రీ రుద్రప్రతాప్‌సింగ్ జేపీ కాంగ్రెసు తరపున ఈ నియోజకవర్గములో నిలబడి ఓడిపోయినారు.

ఈ ప్రాంతము అంతా పర్వతమయమున్ను, పులులమయమున్ను. దీనికి కోరాపుట్టిజిల్లాలోని రాయగడకు సంబంధము వున్నది. కాశీపూర్‌కు రాయగడకు మధ్య ఒక రోడ్డువుందిగాని అది ఎందుకు పనికిరాదు. 80మైళ్లొకజీపులో ప్రయాణంచేయడానికి 4 గంటలు పడుతుంది. రాయగడ నియోజకవర్గము 1952 నుంచికూడా కాంగ్రెసు చేతులలోనే ఉన్నది. శ్రీ మాదంగి కామయ్య యీ నియోజకవర్గమునుంచి కాంగ్రెసు అభ్యర్థిగా గెలుస్తూవచ్చారు. ఇప్పుడు తమకు గణతంత్రపరిషత్ తాలూకు శ్యామ ఘనఉల్కాకు పోటీ జరుగుతున్నది. శ్రీ ఉల్కాకిష్సం కటకనియోజకవర్గం నుంచి క్రిందటిసారి ఎన్నికఅయినారు.

మతకలహాల నివారణకు సాముదాయిక జరిమానాలు

జాతీయ సమైక్యతా సంఘ సిఫార్సు

న్యూఢిల్లీ, మే 23: మతకలహాలు నిర్వర్తిస్తుపుడు నేరనిరోధక చట్టాన్ని వుపయోగించడం, అల్లర్లు జరిగిన ప్రాంతాల్లో సాముదాయిక జరిమానాలు విధించడం మొదలైన కొన్ని సూచనలతో జాతీయ సమైక్యతా సంఘం తయారుచేసిన నివేదిక నేడు విడుదల అయింది. ఈ సంఘాన్ని కాంగ్రెసు నియమించింది. శ్రీమతి ఇందిరాగాంధీ దీనికి అధ్యక్షులుగా పనిచేశారు. దేశంలో జాతీయ దృక్పథమును దృఢముచేయడానికి, అల్పసంఖ్యాకవర్గాలకు ఆర్థిక, రాజకీయరంగములలో తగురక్షణలు కల్పించడానికి సంఘం బహుసిఫార్సులుచేసింది.

అల్పసంఖ్యాకుల ఆస్తులను రక్షించడానికి, వ్యక్తులను కాపాడటానికి ఫెడరల్ పోలీసు బలాన్ని ఏర్పాటు చెయ్యడాన్ని గురించి కేంద్రప్రభుత్వం ఆలోచించాలని ఈసంఘంసూచించింది. దుర్గాపూర్‌లో జరిగే అఖిలభారత కాంగ్రెసు సంఘం సమావేశంలో ఈ సంఘం సిఫార్సులు చర్చకు వస్తాయి. కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో వీటిని చేరుస్తారని కూడా అనుకొంటున్నారు.

మతసంబంధమైన పత్రికలను నిషేధించడం విషయమై ఈ సంఘం వూరికే ప్రస్తావిమాత్రంగావ్యవహరించిందే కాని అటువంటి పత్రికలను నిషేధించాలని ఎక్కడా స్పష్టంగా చెప్పలేదు.

పాఠశాలలు, కళాశాలు విద్యార్థులకు సముచిత పాఠ్యగ్రంథాలను నిర్ణయించే విషయం పరిశీలించటానికి కేంద్ర ప్రభుత్వం ఒక సమితిని ఏర్పాటు చేయాలని కాంగ్రెసు నియమించిన జాతీయ సమైక్యతాసంఘం సూచించింది. వీలైతే, కేంద్ర ప్రభుత్వం సమానా పాఠ్యగ్రంథాలను తయారు చేయాలని సంఘం సలహా నిచ్చింది.

జాతీయ సమైక్యతా లక్ష్యాన్ని బలపరచటానికి రాష్ట్రాలలో సాంస్కృతిక అకాడమీలు ఏర్పాటు కావల్సిన అవసరం ఎంతో వుందని సమితి నొక్కి చెప్పింది.

ఆర్థిక రంగంలో, అల్పసంఖ్యాకుల ఉద్యోగ విషయమై సమితి, పురపాలక సంఘాలు, స్థానిక సంఘాలు వారికి ఎక్కువగా సహాయం చేయటానికి వీలు కలుగజేసుకోవాలని సూచించింది. అల్పసంఖ్యాకులను వున్నత పదవుల్లో నియమించి సమాజ బాహుళ్యతనాన్ని చక్కగా తీర్చి దిద్దాలని సమితి ప్రయివేటు సంస్థలనుకూడా కోరింది.

కుల మత ప్రాతిపదికలపై ఏర్పాటు చేసే నూతన విద్యా సంస్థలు వేటికీ గ్రాంటులుకాని, ఆర్థిక సహాయంకాని అందించకూడదని సమితి, ప్రభుత్వాన్ని, ప్రజాసంస్థలను కోరింది.

అల్పసంఖ్యాకుల ఆస్తులను పరిరక్షించడానికి, వ్యక్తులను కాపాడటానికి తీసుకోవాల్సిన చర్యలగూర్చి ప్రస్తావిస్తూ, సమితి, భారతి ఏవిలో కోడ్ లోని 153 (ఏ) సెక్షనును తగు విధంగా సవరించాలని సూచించింది. అల్లర్లు జరిగిన వర్గాలకు సాముదాయిక జరిమానాలు విధించాలని సమితి సూచించింది.

మతసంబంధమైన అల్లర్లు లేక శాంతిభంగం వాటిల్లే అపాయంకాని పొడసూపినప్పుడు నేరనిరోధక చట్టాన్ని వుపయోగించాలని సమితి సిఫార్సు చేసింది. మత వివక్షతలను రూపుమాపటంలో కాంగ్రెసు సంస్థ నిర్వహిస్తున్న పాత్రనుగూర్చి ప్రస్తావిస్తూ అల్పసంఖ్యాకులకు లోక్‌సభ, శాసన పరిషత్తు సభల్లో ఎక్కువగా ప్రాతినిధ్యం లభించాలని సమితి సూచించింది.

శ్రీమతి ఇందిరాగాంధీ, సమితి సిఫార్సులపట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధ వహించి వాటిని త్వరలో అమలు పర్చాలని కోరారు.

జాతీయ సమైక్యతాసంఘం, జాతీయ సమైక్యతను బలపరచటంలో వున్నతాధికారులకు తగు మార్గాలు సూచించటానికి ఇంచుమించు శాశ్వత సంఘంగానే కొనసాగుతుందని సంఘం సమావేశకర్త శ్రీ సాదిక్ అలీ తెల్పారు.

పడుపు వృత్తికి దిగిన పడతి గాథ

మేజిస్ట్రేటు కోర్టులో వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 23: నిన్న, నగర మాజిస్ట్రేటు శ్రీ శేషారెడ్డి ముందు వ్యభిచార నిరోధక చట్టముక్రింద హాజరుపెట్టిన ఒక స్త్రీ, తాను ఏ పరిస్థితులలో పతితకావలసి వచ్చిందీ విషాద గాథను వివరించింది.

మాజిస్ట్రేటు స్త్రీకి మూడునెలల శిక్ష విధించి ఆమె గర్భవతి అయినందున అవసరమైన రక్షణ ఇవ్వవలసిందిగా ప్రభుత్వానికి సూచించారు.

26 ఏళ్ళ ఇక్బాల్ బేగం మధ్యమధ్య ఏడుస్తూ తన విషాదగాథను ఇట్లా చెప్పింది. "నాలుగు సంవత్సరాలైంది భర్త నన్ను వదిలేసి, ఆ తరువాత నేనే నువాడ్డుద్ అనే వానికి ఉంపుడుకత్తెగా వున్నాను. పోట్లాట వచ్చింది. అతను కూడా వదిలేశాడు. తరువాత ఆధారం ఏమీలేక ఈ పాపపు జీవితానికి దిగవలసి వచ్చింది. రెండునెలల క్రితము ఒక టాక్సీ డ్రైవరు నన్ను ఒక హోటలుకు తీసుకొని వెళ్ళాడు. మొదటిఅంతస్తులో ఒకగదిలో వున్నాను. మే 18 వ తేదీన పోలీసులు పట్టుకున్నారు. నన్ను అనే హోటలుకు తీసుకొని వెళ్ళారు. కాని కొందరు మాత్రం నేనే పోలీసులకు అరెస్టు చేశారు."

రాష్ట్ర చేనేత సలహా సంఘంలో రభస

మంత్రి ప్రవర్తనపట్ల నిరసనగా సభనుంచి నాయకుల నిష్క్రమణ

(స్వకీయ విలేఖరి)

తిరుపతి మే 22: ఆంధ్ర చేనేత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వి. వీరభద్రరావు, ఆంధ్రచేనేత సహకార సంఘం (విజయవాడ) అధ్యక్షులు శ్రీ కె. బసవరాజు, చీరాల సహకార నూలుమిల్లు కంపెనీ చెయిర్మనర్ శ్రీ ప్రగడకోటయ్య (ఎం. ఎల్. ఏ) అనంతపురం శాసనసభ్యుడు శ్రీ సందానారాయణప్ప, కడప శాసనసభ్యుడు శ్రీపాలా వెంకటసుబ్బయ్య, శాసనమండలి సభ్యులు శ్రీ డి. రమాకొంతరావు, ఆంధ్ర సహకారనూలు మిల్లు కంపెనీ ఉపాధ్యక్షులు శ్రీ అక్కల కోటయ్యగార్లు తిరుమలై ట్రావెలర్సు బంగాళాలో జరిగిన ఆంధ్రప్రదేశ్ చేనేత సలహా సంఘ సమావేశం నుంచి, ఆ సంఘ సమావేశానికి అధ్యక్షత వహించిన లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండాలక్ష్మణ బాపూజీ ప్రవర్తనకు నిరసనగా వెళ్ళి పోయారు. వీరు బయటికి వచ్చి చెసిన ప్రకటనను బట్టి ఈక్రింది విషయాలు తెలియ వచ్చినవి. ఉదయం పదకొండుగంటలకు ఈ సలహా సంఘ సమావేశం ప్రారంభమై ఎజెండాలోని అంశాలమీద చర్చ ప్రారంభించింది. సమావేశపు పుస్తకంలో కిందట సమావేశపు చర్చలను సవరించేటప్పుడు చర్చలను సవరించేయడంతో లిచిన్నీయాంశం దీనిమీద శ్రీ ఐ. వీరభద్రరావు గత సమావేశపు చర్చలు సరిగా రికార్డుచేయలేదన్నారు. కొత్తగా ప్రారంభించిన సహకార నూలుమిల్లు సంపాదించిన లాభాలు భవనాలకు యంత్రాలకు ఆరుసుదల నిధికి సరిపోనప్పుడు మాత్రమే అందుకిందట ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వడమనేది సరి శీలించబలసి వుంటుందన్నారు. దీని మీద అధ్యక్షులు శ్రీ కొండా లక్ష్మణ్ మాట్లాడుతూ మిల్లులకు వచ్చే నికర లాభం సరిపోనప్పుడు మాత్రమే ఈ సబ్సిడీ సంగతి పరిశీలనకు వస్తుందన్నారు. దీనిపై నికరలాభం అంటే ఏమిటి అనేదాన్ని గురించి సభ్యులు చర్చించారు. ఆ తర్వాత శ్రీ వీరభద్రరావు సూచించిన విధంగా సమావేశపు వివరాలను మార్చుచేశారు.

ఆ తర్వాత ఆంధ్ర ప్రదేశ్‌లోని రెండు కేంద్ర చేనేత సహకార సంఘాల లీనీకరణను గురించి పుస్తకంలో ప్రచురించిన అంశాలు కూడా పరిశీలించాలన్నారు. ఈ రెండు సంఘాలు త్వరగా లీనీకరణ కావడాన్ని ఈ సంఘం కోరుతున్నదని అధ్యక్షులు చెప్పినట్లుగా వుండడం సరికాదని సూచిస్తూ శ్రీ వీరభద్రరావుగారు అధ్యక్షులకి ఒక నోటీసు కూడా ఇచ్చారు. వాస్తవానికి శ్రీ ప్రగడ కోటయ్య, మరికొందరు సభ్యులు ఈ రెండు సంఘాల ప్రస్తుత ఆర్థికస్థితిని సరి చూచి పూర్తి వివరాలను సభ్యులకు అందజేయనప్పుడు ఈ సంఘంవారు ఈ విషయమై తమ అభిప్రాయాన్ని చెప్పలేరంటూ తమ విభిన్నాభిప్రాయాన్ని అప్పుడు వ్యక్తం చేశారు. కాని దీనిని సరిగాను, పూర్తిగాను రికార్డు చేయలేదు. చర్చలలో ఇంతకు పూర్వం రికార్డుచేసిన అంశాలుకూడా, శ్రీ వీరభద్రరావు అందజేసిన అభ్యంతరంలోని సంగతులుగూర్చి చర్చను పేర్కొనుండి సభ్యులు కోరుతున్నట్లు స్పష్టంచేశాయి. అంతేకాక మంత్రి మాట్లాడుతూ దీనిమీద చర్చకు అనుమతించడం లేదా సభ్యులు చెప్పినది రికార్డుచేయడం జరగదన్నారు ఈ సందర్భంలోనే మంత్రి ప్రవర్తన సరిగాలేదని, ఆయన వాడినభాష పార్లమెంటరీ విధానానికి విరుద్ధమైనదిగాను, సభ్యుల ఆత్మగౌరవానికి భంగము కలిగించేదిగాను వుందని చెబుతున్నారు.

అంతేకాక శ్రీ ప్రగడ కోటయ్య ఒక ఆక్షేపణ తెచ్చారు. శ్రీ కొండాలక్ష్మణ్ హైదరాబాదు కేంద్రసంఘానికి మాజీ అధ్యక్షులు, నేత సహకార నూలుమిల్లు (హైదరాబాదు) అధ్యక్షులుగాను వున్నందున, ఆంధ్ర తెలంగాణాసంఘాలలీనీకరణసమస్యలో ఆయన కూడా భాగస్వామి కనక, ఈ సమావేశానికి ఆయన అధ్యక్షతవహించరాదన్నారు. ఈ అభ్యంతరం మీద చర్చకు అవకాశమివ్వకుండా అధ్యక్షులు శ్రీ లక్ష్మణ్ దానిని త్రోసివేశారు. దీనికి తమ నిరసన తెలియజేస్తూ

దిన దినానికీ

చర్మసౌందర్యం అతి మనోహరం

అది కొత్త రెక్సోనా చమత్కారం

విశ్రాంతిగా కాలు జారుతూ మీ చర్మానికి పరిపూర్ణ రక్షణ కలుగుతుంది. అది మీగడలంత మృదువుగా వుంటుంది...పొగాకు గరిగించి కూడా క్రమేణ మెరుగు పర్చుతుంది. అది దుమ్ములోని కొట్టుకు పోతూ, దాని నష్టపరుచుకుంటూ, మనకూడా ...పొగమంచు పుడుతుంది! గుండెలోంచి మీద పోతూంటే క్రమేణ కనుమరుగు-రెక్సోనా కొంచెం కొట్టినక్కడ పిల్ల స్నానానికి పిల్లపైకి.

కొత్త రకపు మూత, కొత్త ఆకారం, కొత్త అందమైన రంగు కొనుక్కోండి కొత్త రెక్సోనా మీకు క్రమేణ!

కొత్త రెక్సోనా—మీ చర్మానికి గుణకారి

RP: 140-X34 TL

గజదొంగలతో గ్రామీణుల పోరాటం

ఇద్దరి మృతి : పలువురికి గాయాలు

ముజఫర్ పూర్, మే 20: ముజఫర్ పూర్ జిల్లా సీతామర్హి సబ్‌డివిజన్‌లోని పర్మ్‌రామ్‌పూర్ గ్రామంలో గనవంతుడైన ఒక రైతు యింటిమీద సాయుధులైన గజదొంగలముఠా దాడి చేసిన సందర్భంలో దొంగలకు గ్రామీణులకు మధ్య పోరాటం చెలరేగింది.

ఈ ఘర్షణలో మరణించిన యిద్దరిలో ఒక గజదొంగగూడా ఉన్నాడు. అనేకమంది గ్రామీణులు గాయపడ్డారు.

తటస్థ రాజ్యాల మహాసభ

ప్రాథమిక సమావేశానికి ఆర్. కె. నెహ్రూ వెళ్ళనున్నట్టు వెల్లడి

న్యూఢిల్లీ, మే 18: తటస్థరాజ్యాల అధినాయక మహాసభ సందర్భంగా కైరోలో జరిగే ప్రాథమిక సమావేశానికి భారత విదేశాంగశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ హాజరౌతారని ప్రధాని నెహ్రూ నేడు అన్నారు.

తటస్థరాజ్యాల అగ్రనాయక సమావేశంలో పాల్గొనటానికి భారత్ అంగీకరించిందా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ నెహ్రూ ప్రాథమిక సమావేశంలో ఆ ప్రశ్న ఉదయించదనీ, ప్రాథమిక సమావేశానికి వస్తున్నామని చెప్పాంకాబట్టి ఒకటి మరొకదానికి దారితీయ వచ్చుననీ అన్నారు.

ప్రాథమిక సమావేశాల జూన్ మొదటి వారంలో కైరోలో జరుగవచ్చునని తెలుస్తున్నది.

Art. CC-TEL.



దేశమంతటా తెలిసిన బధ్ధ్యుసిఐ ప్రత్యేక ఖండాంతర ప్రఖ్యాతి నొందిన ఐఎస్ఐ పుష్కలమైన, మీకు ఇండియాలో తయారయ్యే ఉత్తమమైన కేబిల్సు యివ్వబడుచున్నవని భావించండి!

ఇన్సులేటెడ్ వైర్ & కేబిల్ ఇన్‌డస్ట్రీస్
బొంబాయి-39

ప్రొప్రయిటర్లు:
శశి బ్రదర్స్ ప్రైవేట్ లిమిటెడ్,
వాప్సాని హౌస్, దిన్‌షావాచారోడ్,
బొంబాయి - 1

మద్రాసు, ఆంధ్ర, మైసూరు & కేరళ రాష్ట్రములకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
భూపేంద్ర కుమార్ & కంపెనీ, 65, అపోల్లో వీధి, ఫోర్టు, బొంబాయి-1.
ఫోన్: 251939 తంతి: BHUPENKO



LLC-4 TL

అమెరికా ఉపాధ్యక్షుడు శ్రీ జాన్సన్, భారత ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్‌కు అమెరికా చరిత్రనంపుటిని బహూకరించారు.

నెల్లూరులో క్షయ ఆస్పత్రి కొత్త భవనం

గోపాలరెడ్డిచే ప్రారంభోత్సవం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

నెల్లూరు, మే 23: కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నలభై వేల రూపాయలతో ఇక్కడి కుయానుపత్రికి కట్టిన కొత్తభవనానికి కేంద్రమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి నిన్న ప్రారంభోత్సవం చేశారు.

పది సంవత్సరాల క్రితం 42 మంది రోగులు వుండటానికి సౌకర్యంతో ప్రారంభమయిన ఈ ఆసుపత్రిలో ఇప్పుడు 220 మందికి వసతి ఏర్పడటం హర్షించదగిందని శ్రీ గోపాలరెడ్డి అన్నారు. త్వరలోనే 300 మందికి తగిన వసతి ఇక్కడ లభించగలదని ఆశిస్తున్నామన్నారు.

ఈ ఆస్పత్రికి వచ్చే పేదల వసతి నిమిత్తం శ్రీ కిశాల కోదండరామరెడ్డి, శ్రీ ఇందూరు కృష్ణయ్య కట్టించిన గృహాలకూ, రోగుల కాలక్షేపార్థం శ్రీ మేనకూరి బలరామరెడ్డి కట్టించిన భవనానికి కూడా శ్రీ గోపాలరెడ్డి ప్రారంభోత్సవాలు జరిపారు. రోగులకూ, లేని వారికీ కలవాగు ఈ విధమైన సౌకర్యాలు సమకూర్చి, సహాయ సానుభూతులు ప్రదర్శించటం చాలా అవసరమని శ్రీ గోపాలరెడ్డి అన్నారు.

మొట్టమొదట ఆసుపత్రి సూపరింటెండెంటు డాక్టర్ భావ నారాయణ నివేదిక చదివారు. శ్రీ ఒద్దేటి విశ్వనాథం ఆస్పత్రి చరిత్రను వివరించారు. జిల్లావైద్యాధికారి డాక్టర్ ఎతిరాజులు కృతజ్ఞతాభివందనలతో కార్యక్రమం ముగిసింది.

పశ్చిమబెంగాల్ అంతటా హర్తాళ్

సిల్చార్ కాల్పులకు నిరసనగా జరుపాలని విజ్ఞప్తి

కలకత్తా, మే 21: అస్సాం ప్రభుత్వం అనుసరిస్తున్న పాశవిక విధానానికీ, ముఖ్యంగా సిల్చార్‌లో పోలీసులు కాల్పులు జరిపినందుకు నిరసనగా ఈనెల 24 న రాష్ట్ర వ్యాప్తంగా హర్తాళ్ జరుపాలని పశ్చిమ బెంగాల్ వామపక్ష నాయకులు ప్రజలనుకోరారు.

శ్రీ బిపిన్‌కానంద ముఖర్జీ అధ్యక్షతన యిక్కడ జరిగిన బహిరంగ సమావేశంలో పైనిర్ణయం చేయబడింది. అస్సాంలో బెంగాలీభాషకు సముచిత స్థానమివ్వాలన్న కచార్ ప్రజలకోర్కెను బలపరుస్తూ, సమావేశం తీర్మానించింది.

న్యాయవాదుల బిల్లు

రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ, మే 20: ఇటీవల పార్లమెంటు ఆమోదించిన "న్యాయవాదుల బిల్లు"ను రాష్ట్రపతి ఆమోదించారు. ఇంక శాసనమవుతుంది.

భారత్ కంటికీ ఒక బార్ కౌన్సిల్‌ను; (భారతి బార్ కౌన్సిల్) ప్రతి రాష్ట్రానికి ఒక బార్ కౌన్సిల్‌ను (రాష్ట్ర బార్ కౌన్సిల్); ఏర్పాటు చేసేందుకు ఈ బిల్లులో వీలు కల్పించబడింది.

న్యాయవాదుల సామాన్యజ్ఞానితాలో వున్న వక్రీకరణకు సుప్రీం కోర్టుతో సహా దేశంలో ఏప్రాంతంలోనైనా ప్రాక్టీసు చేసేందుకు హక్కు వుంటుంది.

"అన్నట్టు నా హెర్క్యులిస్ తాళం వేశానో లేదో చూసుకొని వస్తా"

హెర్క్యులిస్ అతని అమూల్యమైన రక్షణ

మీరు సైకిలు కొనుక్కోవాలంటే మీరూ మీ వాళ్లూ కూడా అనేకవిధాల ఇబ్బంది తగ్గించుకోవలసి రావచ్చు - బస్సులకనండి, కాఫీ వంటహోటళ్లకనండి, వీధి పోరే అనండి, పగ పట్రా అనండి...

అందుచేత ఆ కొనేదేదో ఉత్తమోత్తమమైనదే కొనాలనిపించడం సహజం. హెర్క్యులిస్ కొనండి కంటికి ఇంపైన రూపం, ఎదురుగాలిలో కూడా సుఖప్రయాణంగా వెళ్లడానికి అనువుగా తీర్చిదిద్దిన రూపురేఖలు, హాయిగా, సాఫీగా సాగిపోయే వడక - ఇవి దీనికి ప్రథమస్థానం సంపాదించిపెట్టాయి. ప్రపంచవ్యాప్తంగా 134 సైకిలుకు దేశాల్లో హెర్క్యులిస్‌నే మిగతావాటిమీద ఎన్నికచేస్తున్నారు.

ఇండియాలో అన్నిటికన్నా పెద్దదైన ఫ్యాక్టరీలో, సర్వాంగ సమగ్రమైన సాధన సంపత్తితో నిర్ణీత ప్రమాణాలకు తూచి తప్పకుండా తయారుచేసిన విభాగాలతో హెర్క్యులిస్ సైకిలు నిర్మించబడుతోంది.



"స్ప్రాంగ్-గ్రేనోరైజింగ్" పద్ధతిలో తుప్పు పట్టడానికి ఏమాత్రం అస్కారం లేకుండా కట్టుదిట్టం చేస్తారు. ఆపైన ముమ్మారు ఎనామెల్ చేయడంవల్ల సైకిలు ధగధగ మెరుస్తూ వుంటుంది.

మీ సైకిలు పెట్టుబడిలాటిది. హెర్క్యులిస్ మీ సొమ్ముకి పూర్తి విలువనిస్తుంది.

భారత్‌లో నూనె అన్వేషణ

బర్మాఆయిల్ కంపెనీతో ఒప్పందం కుదిరే సూచన

న్యూఢిల్లీ మే 21: భారత్‌లో నూనె అన్వేషణ పరిశోధనలు జరిపేవిషయమై భారతప్రభుత్వంతో జరిపిన తుదిసంప్రతింపులపై 'బర్మా ఆయిల్ కంపెనీ' లండన్‌లోని తన ప్రధాన కార్యాలయానికి నివేదిక పంపినట్లు నేడిక్కడ తెలిసింది.

నూనెకు బర్మాఆయిల్ కంపెనీ ప్రతినిధి యిటీవలలండన్‌లో కంపెనీడైరెక్టర్లతో సంప్రతించి వచ్చారు. నూనె అన్వేషణ విషయంలో భారత ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోడానికి భారత ప్రభుత్వం ప్రతిపాదించిన "ప్రాతిపదికలకు కంపెనీ డైరెక్టర్లు తుది ఆమోదం పొందడానికి నూనెకు కంపెనీ ప్రతినిధి లండన్‌కు తుళ్ళి పోవచ్చు.

ఒప్పందం కుదిరేందుకు మంచి అవకాశాలున్నాయని అధికార వర్గాల వారు నేడిక్కడ చెప్పారు.

'ఆయిల్ ఇండియా లిమిటెడ్' కంపెనీ యాజమాన్యము, పాలన, సాంకేతిక అజ్మాయిషీలలో భారతప్రభుత్వానికి 50 శాతము వాటా వుండేట్లు మార్చాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదన పైనే చర్చలు జరిగాయి. ప్రస్తుతం ఈ కంపెనీలో ప్రభుత్వానికి మూడింట ఒక భాగం వాటా వుంది. ఇందుకు ఒప్పందం కుదిరితే ఆయిల్ ఇండియా కంపెనీ అస్సాంలో మరికొన్ని ప్రాంతాలలో నూనె అన్వేషణ జరుపడానికి భారత ప్రభుత్వం నుండి కాలు పొందుతుంది. ఆయిల్ ఇండియా కంపెనీ ఉత్పత్తి చేయబోయే నూనెకు లభ్యమయ్యే ధర విషయంలోకూడా, బర్మా ఆయిల్ కంపెనీ లండన్‌లోని ప్రధాన కార్యాలయం అభిప్రాయ వివరణలను కోరుతున్నది.

ఒప్పందం కుదిరితే విదేశీ ఆయిల్ కంపెనీతో యిలాంటి ఒప్పందం కుదుర్చుకోడం యిదే ప్రథమం అవుతుంది.

బొంబాయిలో లూబ్రికేటింగ్ (కందెన, గ్రీస్ వగైరాల తయారు చేసేది) కర్మాగారాన్ని సమవాటా ప్రాతిపదికపై కాలక్రోల్ ఎందుకు కేంద్ర ప్రభుత్వం అమెరికా ఆయిల్ కంపెనీతో సంప్రతింపులు జరుపుతున్నది.

మణిపూర్ ప్రాంతంలో తుపాను. ఒకని మృతి

ఇంఫాల్, మే 20: మణిపూర్ సబ్‌డివిజన్‌కు చెందిన టౌబాల్ ప్రాంతంపై మొన్న ఉదయం దెబ్బతీసిన తుపాను మూలంగా ఒక వ్యక్తి మరణించాడు. మరో 20 మంది దాకా గాయపడ్డారు.

గాలివాన విసుగుకు దాదాపు 185 కచ్చా యిళ్లు నష్టపడ్డాయి.

ఈ వివరాన్ని గురించిన వివరాలు యింకా అందలేదు.

గుంటూరు, మే 20; ప్రముఖ వైద్యులు డాక్టర్. జి. వి. హనుమంతరావు తమ 65 వ ఏట ఇక్కడి హాస్పత్రిలో మరణించారు. వీరు గుంటూరు పట్టణ వైద్యసంఘం అధ్యక్షులు, రాష్ట్ర వైద్య సంఘం కార్యదర్శి, అఖిలభారత వైద్యసంఘ కార్యనిర్వాహక సభ్యులుగా వైద్యరంగంలో ప్రముఖ పాత్ర నిర్వహించారు. (స్వ. వి)

పియర్స్ టాల్‌కమ్
—సౌందర్యానికి ఉనికిపట్టు!



ప్రియర్స్ వాసనచూడండి....ప్రశంసనీయ కొత్త పరిమళం.
సర్వదా మీరు దగ్గిరే వుండాలనిపించే మరపురాని పరిమళం. పియర్స్...
రోజల్లా సుకుమారంగా వుంచి హాయిగొలిపే టాల్కం పౌడర్!
మీ సౌందర్యాన్ని కాపాడే శుద్ధమైన, సౌమ్యమగు గ్లిసరిన్‌తో గూడిన పియర్స్ నమ్మును నిర్మించిన వారిచే తయారు చేయబడినది!

పియర్స్ .... సుందర వనితా సాంప్రదాయం

రెండు సైజులలో: పెద్ద సైజు మరియు పాడుపైన సైజు

PTP. 3 R-X52 TL లండన్‌లోని ఎ అండ్ ఎఫ్ పియర్స్ లి., తరపున హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్‌చేత భారతదేశంలో తయారు చేయబడినది

పియర్స్ బహుమాన పెట్టె!
ఒక శుద్ధమైన, సురభిళ పియర్స్ సబ్బు బిళ్ల...
పట్టునంటి—పెద్దది పరిమళ పియర్స్ టాల్కమ్ ఒక డబ్బీ...
మనోహర రంగులోనున్న విడుగని ఎన్న పన్నెండు 4...
ఇవన్నియు ఈ పొగడైన బహుమాన పెట్టెలో వున్నవి!
ప్రత్యేక శుభసమయాలకు తగిన బహుమానం
ఇంకా ఎక్కువ పియర్స్ బహుమానాలకోసం చేచియుండండి!

లండన్‌లోని ఎ అండ్ ఎఫ్ తరపున హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్‌చేత భారతదేశంలో తయారుచేయబడినది. PTP. 3 (E)-X46 TL

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S RadhaKrishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1 Editor Sambhu Prasad
Phone: Madras 2544 & 21747 Hyderabad: 5703.